జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్...
రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 126 | హైదరాబాద్, ఫిబ్రవరి 26 శనివారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

# ఉక్రెయిన్‌పై రష్యా రెండో రోజూ...
# భీకర యుద్ధం..



## చర్చలకు సిద్ధం
### రష్యా సంచలన నిర్ణయం

మాస్కో: ఉక్రెయిన్‌తో భీకర యుద్ధం ప్రారంభించిన రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్, ప్రపంచ దేశాలు ఎన్ని అభ్యంతరాలు చెప్పినా వినకుండా దండయాత్రం కొనసాగి స్తూ వస్తున్నారు. యూరోపియన్ యూనియన్ ఆంక్షల పర్వం కురిపించిన పెడచెవిన పెట్టారు. పైగా ఈ విషయంలో జోక్యం చేసుకుంటే మర్యాదగా ఉండదని, తాను ఎంతకైనా తెగిస్తానని గురువారం హెచ్చరికలు సైతం చేశారు. అయితే శుక్రవారం సాయంత్రం చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో మాట్లాడిన తర్వాత ఒక్కసారిగా మనసు మార్చుకున్నా రు. నిజంగానే చైనా అధ్యక్షుడి ప్రభావమో, లేదంటే మరింకేదైనా కారణం ఉందో తెలియదు కానీ.. ఉక్రెయిన్‌తో చర్చలు జరిపేందుకు సిద్ధమని పుతిన్ ప్రకటించారు. ఇరు దేశాలకు సరిహద్దు దేశమైన బెలారస్ రాజధాని మిన్స్క్‌కు చర్చల కోసం ఎన్నున్నారు. మిన్స్క్‌కు తమ ప్రతినిథులను పంపించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు పుతిన్ కార్యాలయ అధికార ప్రతినిధి డ్మిర్టీ పెస్కోవ్ పేర్కొన్నారు.



కీవ్ : ఉక్రెయిన్‌పై రెండో రోజూ రష్యా భీకర యుద్ధం చేస్తోంది. ఉక్రెయిన్ రాజధాని నగరం కీవ్ సహా ప్రధాన నగరాలపై గురువారం ఉదయం ప్రారంభమైన భీకర దాడుల్లో ఇప్పటి వరకు దాదాపు 137 మంది ఉక్రెయినియన్లు ప్రాణాలు కోల్పోయినట్లు అంచనా. భూ, ఆకాశ, సముద్ర మార్గాల్లో ఈ దాడులు జరుగుతున్నాయి. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత యూరోపులో ఏర్పడిన భారీ సంక్షోభాల్లో ఇదొకటి. నిన్నటి నుంచీ రష్యా భీకర యుద్ధంతో ఉక్రెయిన్ చిగురుటాకులా వణికిపోతోంది. యుద్ధం విషయంలో వెనక్కి తగ్గేదే లేదని రష్యా అధ్యక్షుడు పుతిన్ ఛాలెంజ్ చేసి మరీ చెబుతుండగా.. ఉక్రెయిన్‌ను ఒంటరిగా వదిలేశారని.. ప్రపంచం పట్టించుకోవట్లేదని అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్‌స్కీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాగా.. రష్యా జరుపుతున్న దాడుల్లో జరుగుతున్న విధ్వంసాలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను సామాజిక మాధ్యమాల్లో చూసిన ప్రపంచం తల్లడిల్లిపోతోంది. ప్రపంచ దేశాల నేతలు ఆందోళన వ్యక్తం చేస్తూ, సంయమనం పాటించాలని రష్యాను కోరుతున్నారు. కీవ్‌లో యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ రష్యాలోని సుమారు 51 నగరాల్లో నిరసన ప్రదర్శనలు నిర్వహించిన దాదాపు 1,700 మంది రష్యన్లను పోలీసులు అరెస్టు చేశారు.

## ప్రాణాలతో నన్ను చూడడం ఇదే చివరిసారేమో



రష్యా ముప్పేట దాడుల నుంచి ఉక్రెయిన్ దేశాన్ని కాపాడుకునేందుకు దేశ అధ్యక్షుడు జెలెన్‌స్కయ్ స్వయంగా యుద్ధరంగంలోకి దిగారు. రష్యా సైన్యానికి ఎదురొడ్డి పోరాడేలా ఉక్రెయిన్ సైన్యాన్ని ప్రోత్సహిస్తూ.. సైనికుల వెన్నంటి నడుస్తున్న ఆయన నిన్న (మిగతా 2లో..)

## అనధికార లేఅవుట్లలో ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై హైకోర్టు కీలక తీర్పు




హైదరాబాద్: అనధికార లేఅవుట్లలో ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. అనధికార లేఅవుట్ల ప్లాట్లనూ షరతులతో రిజిస్ట్రేషన్ చేయాలని కోర్టు ఆదేశించింది. రిజిస్ట్రేషన్ల శాఖ ఉత్తర్వులను సవాల్ చేస్తూ హైకోర్టులో 5 వేలకు పైగా పిటిషన్లు దాఖలయ్యాయి. వేల సంఖ్యలో పిటిషన్లు వస్తున్నందున హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. షరతులతో కూడిన రిజిస్ట్రేషన్లు చేయాలని సబ్ రిజిస్ట్రార్లకు న్యాయస్థానం ఆదేశించింది. సుప్రీంకోర్టు తుది తీర్పునకు లోబడి ఉంటుందని డాక్యుమెంట్‌లో రాయాలని, సుప్రీం తుది తీర్పునకు లోబడి ఉంటుందని ఈసీ, వెబ్‌సైట్‌లోనూ పేర్కొనాలని సూచించింది. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, 30 అడుగుల రోడ్డు లేని ప్లాట్ల కొనుగోళ్లపై హెచ్చరించాలని, చట్ట ఉల్లంఘనలపై కొనుగోలుదారులదే బాధ్యత అని డాక్యుమెంట్‌లో రాయాలని హైకోర్టు సూచించింది.

## సిరిసిల్లలో అపారల్ మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమ..
### మంత్రి కేటీఆర్ సమక్షంలో అవగాహన ఒప్పందం

సిరిసిల్ల : సిరిసిల్లలో అపారల్ (దుస్తులు) మ్యానుఫ్యాక్చరింగ్ ఫ్యాక్టరీ పెట్టేందుకు ప్రముఖ జౌళి సంస్థ టెక్స్‌పోర్ట్ గ్రూప్ ముందుకు వచ్చింది. శుక్రవారం హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో రాష్ట్ర మంత్రి కే తారకరామారావు సమక్షంలో ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. సిరిసిల్లలోని పెద్దూరు గ్రామ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం అపారల్ పార్కును ఏర్పాటు చేస్తున్నది. ఈ పార్క్‌లో పరిశ్రమకు సంబంధించిన పలు కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయి. మొత్తం 63 ఎకరాల సువిశాల పార్క్‌ను సుమారు 175 కోట్ల రూపాయలతో తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి చేయనున్నది. అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేస్తున్న ఈ పార్కు ద్వారా వేలాది మందికి ఉపాధి లభించే అవకాశం ఉన్నది. వస్త్రాల ఉత్పత్తితో పాటు ఎగుమతులకు అనుగుణంగా బిల్ట్ టు సూట్ పద్ధతిన దేశంలోనే తొలిసారిగా (మిగతా 3లో..)



texport.

## 27వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో: హరీష్ రావు



హైదరాబాద్: రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ఈ నెల 27వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని తెలిపిన మంత్రి హరీశ్ రావు తెలిపారు. పల్స్ పోలియోను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పల్స్ పోలియోలో భాగంగా 0–5 ఏండ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయనున్నట్టు ఆయన చెప్పారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా హెల్త్ సెంటర్లు, అంగన్వాడీలు, ప్రభుత్వ పాఠశాలలు, లైబ్రరీలు, బస్టాండ్లు, ఎయిర్ పోర్టులు, పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటలవరకు కార్యక్రమం ఉంటుందన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో మొత్తం 38 లక్షల మందికిపైగా పిల్లలకు పోలియో చుక్కలను వైద్యారోగ్యశాఖ వేయనున్నదని ఆయన తెలిపారు.

## ఒడిశా మాజీ సీఎం హేమానంద బిశ్వాల్ కన్నుమూత



ఒడిశా :ఒడిశా మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత హేమానంద బిశ్వాల్(83) కన్నుమూశారు. భువనేశ్వర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బిస్వాల్ తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. డిసెంబర్ 1, 1939న ఝూర్సుగూడ జిల్లాలోని ఠాకూర్‌పాడలో జన్మించిన బిశ్వాల్ ఒడిశా ముఖ్యమంత్రిగా రెండుసార్లు పనిచేశాడు. డిసెంబర్ 7, 1989 నుండి మార్చి 5, 1990 వరకు ఒకసారి... డిసెంబర్ 6, 1999 నుండి మార్చి5, 2000 వరకు మరోసారి ముఖ్యమంత్రిగా ఉన్నారు. బిశ్వాల్ ఒడిశా మొదటి గిరిజన ముఖ్యమంత్రి. 1974లో తొలిసారి ఒడిశా అసెంబ్లీకి ఎన్నికైన బిశ్వాల్.. రాష్ట్ర అసెంబ్లీకి ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2009లో సుందర్‌గఢ్ నుంచి ఎంపీగా గెలిచారు. ఎమ్మెల్యేగా ఎన్నికయ్యే ముందు కిరిమిర పంచాయతీ సమితి చైర్మన్‌గా ఉన్నారు.

## ‘దేవాలయాల విశిష్టతలను చాటి చెప్పడమే లక్ష్యం’..
### ‘దేవాయతనం’ సదస్సు ప్రారంభించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి..

కర్ణాటక : కర్ణాటకలోని హంపిలో భారతదేశంలోని దేవాలయాల నిర్మాణాలను, వాటి విశిష్టతలను వివరించే ‘దేవాయతనం’ సదస్సును కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించారు. అలాగే దేశంలోని 75 విశిష్ట దేవాలయాల ప్రాముఖ్యతను తెలియజేసే బుక్‌లెట్‌ను కూడా ఆయన ఈ సమావేశంలో ఆవిష్కరించారు. ‘ఆజాదీ కా అమృత్ మహోత్సవ్’లో భాగంగా ఫిబ్రవరి 25, 26 తేదీల్లో ఈ అంతర్జాతీయ సదస్సును సాంస్కృతిక మంత్రిత్వ శాఖకు చెందిన ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా నిర్వహిస్తోంది. దేవాలయాలకు సంబంధించిన తాత్విక, మత, సామాజిక, ఆర్థిక, సాంకేతిక, శాస్త్రీయ, వాస్తు, తదితర అంశాలపై సదస్సులో చర్చ జరుగుతుందని కిషన్ రెడ్డి తెలిపారు. అంతేకాకుండా నగారా, వేసారా, ద్రావిడ, కళింగ, ఇతర ఆలయ నిర్మాణ శైలులు,




అభివృద్ధిపై కూడా చర్చిస్తారని అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో దేశంలోని పురాతన, చారిత్రాత్మిక (మిగతా 2లో..)

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్ధే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం
1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.
సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

## బోయిని శ్రీనివాస్ ను సన్మానించిన బీసీ జాగృతి



మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి25,ప్రజాపాలన: గూడెం సత్యనారాయణ స్వామి టెంపుల్ డైరెక్టర్ గా ఎన్నికైన బోయిని శ్రీనివాస్ ను తెలంగాణ బీసీ జాగృతి ఆధ్వర్యంలో హైటెక్ సిటీ లో గల తెలంగాణ బీసీ జాగృతి కార్యాలయంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలు అందరూ ఐక్యంగా ఉండాలని, బీసీల అందరి కోసం ఎల్లవేళలా నావంతుగా కృషి చేస్తానని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ బీసీ జాగృతి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు మడుపు రామ్ ప్రకాష్ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి లక్ష్మణ్ ఉపాధ్యక్షులు వైద్య భాస్కర్ యువ జాగృతి పట్టణ అధ్యక్షులు మాంచర్ల సదానందం ప్రచార కార్యదర్శి బద్ది శ్రీనివాస్ సీనియర్ నాయకులు దేవరకొండ విజయ భాస్కర్ పూరెల్ల రాజమౌళి సల్ల విజయ కుమార్ కొండపాక మచ్చయ్య భద్ర గుంట రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రవేశపెట్టిన బడ్జెట్ కు వ్యతిరేకంగా నిరసన

### ప్రజా సంఘాలు నల్లబ్యాడ్జీలతో నిరసన



ఆసిఫాబాద్ జిల్లా ఫిబ్రవరి 25 (ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లా కేంద్రంలోని పెట్రోల్ బంక్ ఆవరణలో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు వ్యతిరేకంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. శుక్రవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిఐటియు, కెవిపిఎస్, డివైఎఫ్ఐ,సంఘాల ఆధ్వర్యంలో నాయకులు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు వ్యతిరేకంగా పెట్రోల్ డీజిల్, రేటు తగ్గించాలని, ఎరువులపై సబ్సిడీని పెంచాలని, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి త్రివేణి, జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బోర్కుటే శ్యామ్ రావు, గోడిసెల కార్తీక్, దుర్గం పవన్, నిఖిల్,రాజ్ కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## భీకర యుద్ధం..

(మొదటి పేజీ తరువాయి)

శుక్రవారం ఉదయం సెంట్రల్ కీవ్‌లో రెండు భారీ పేలుళ్ళు వినిపించాయి. రష్యన్ సేనలు కీవ్‌ను సమీపిస్తున్నాయి. అయితే ఉక్రెయిన్ సైన్యం ఫేస్‌బుక్ పేజీలో తెలిపిన వివరాల ప్రకారం, కీవ్‌లో సాధారణ ప్రజలు నివసించే ప్రాంతాలపై రష్యా దాడులు చేస్తోంది. రష్యాకు రెండు భయానక బహుమతులను ఇచ్చామని ఉక్రెయిన్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ తెలిపింది.

## ప్రాణాలతో నన్ను చూడడం ఇదే చివరిసారేమో

యురేపియన్ యూనియన్ నేతలతో కలసి మాట్లాడిన విషయం తెలిసిందే. రష్యా ఏకపక్షంగా యుద్ధానికి దిగిందని.. అండగా ఉంటాయని భావించిన నాటో దేశాలు, అమెరికాతోపాటు ప్రపంచ దేశాలన్నీ ప్రేక్షకపాత్ర పోషించడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధంలో యూరోపియన్ నేతలు తమకు అండగా నిలబడకపోయినా తాము వెన్నుచూపడం లేదని, ఒంటరిగానే పోరాటం చేస్తున్నామని చెప్పిన్నట్లు మీడియాలో వార్తలు వచ్చాయి. యూరోపియన్ నేతలతో మాట్లాడిన సందర్భంగా 'మీరు నన్ను మీరు ప్రాణాలతో చూడటం బహుశా ఇదే చివరి సారేమో' అంటూ జెలెన్‌స్కయ్ ఒకింత ఉద్విగ్నంగా చెప్పిన్నట్లు సమాచారం. యూరప్ దేశాల వ్యవహారాలు రాసే సీనియర్ జర్నలిస్ట్ బరాక్ రావిడ్ కొద్ది సేపటి క్రితం ఈ విషయాన్ని ట్వీట్ చేశారు. ఈ వీడియోకాల్‌ను చూసిన ఇద్దరు సాక్షులు తనకు ఈ విషయం చెప్పినట్లు బరాక్ రావిడ్ పేర్కొన్నారు.

## 'దేవాలయాల విశిష్టతలను చాటి చెప్పడమే లక్ష్యం'..

(మొదటి పేజీ తరువాయి)

ప్రదేశాలను, కట్టడాల అభివృద్ధి, అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. అభివృద్ధి, సాంస్కృతిక వైభవం, నమ్మకం, సాంకేతిక విజ్ఞానం, యావత్ ప్రపంచానికి భారతదేశం మార్గదర్శకంగా ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఎలా ముందుకు సాగుతోందన్న దానిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఈ సమావేశంలో వివరించారు. ఈ సదస్సులో భారతదేశంలోని గొప్ప దేవాలయాలకు సంబంధించిన వివిధ కోణాలపై పండితులు చర్చించనున్నారు. ఆలయం ఆకృతి, నిర్మాణ పరిణామం, దేవాలయ ప్రాంతీయాభివృద్ధి, సంస్కృతి, విద్య, పరిపాలన, ఆర్థిక వ్యవస్థ, ఆగ్నేయాసియాలో దేవాలయాల సంస్కృతి, తదితర కీలక అంశాలు చర్చకు వస్తాయి. విద్వాంసులు, భారతీయ చరిత్ర, పురావస్తు, సంస్కృతి, వాస్తుశిల్ప శాస్త్రలకు అభ్యసించే విద్యార్థులకు, సాధారణ ప్రజలకు ఈ సదస్సు ఉపయోగకరం. పండితులు, విద్యార్థులలో భారత దేవాలయాల విశిష్టతలపై ఆసక్తిని కలిగించడమే కాకుండా.. వాటి గొప్పతనాన్ని తెలియజేయడమే లక్ష్యంగా ఈ సదస్సు జరుగుతుంది. భారతీయ దేవాలయాలు వాటి అద్భుత నిర్మాణాలకు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయి. ఈ నిర్మాణాలు భారతదేశ చరిత్ర, సంస్కృతి, వారసత్వాన్ని చాటి చెబుతాయి. ఆలయాల నిర్మాణం ఉపఖండంలోనే కాకుండా ఆగ్నేయ, తూర్పు ఆసియా వంటి సమీప పొరుగు ప్రాంతాల్లోనూ ఓ పుణ్యకార్యంగా ఆచరిస్తున్నారు. దేశంలో 2 మిలియన్లకు పైగా హిందూ దేవాలయాలు ఉన్న సంగతి తెలిసిందే.

## పార్స్ తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్‌గా వసపాక నరసింహస్వామి నియామకం



ఫిబ్రవరి25 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికారం సమితి(పార్స్) వశపాక నరసింహ స్వామి తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివభాగ్యరావు బహుజన వశపాక నరసింహ స్వామి తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్‌గా వశపాక నరసింహ స్వామి రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్, అసెంబ్లీ, జిల్లా, మండలాల్లో నాయకత్వాన్ని తయారు చేయాలని తద్వారా బహుజన రాజ్యాధికార ఆవశ్యకతను గుర్తించే విధంగా కృషి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్స్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ కోలా జనార్ధన్ వశపాక నరసింహ స్వామి కి అభినందనలు తెలిపారు. వశపాక నరసింహ స్వామి నియామకం పట్ల పలువురు బహుజనులు శుభాకాంక్షలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## పార్స్ తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్‌గా రామగిరి ప్రకాష్ నియామకం



ఫిబ్రవరి25 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికారం సమితి(పార్స్) రామగిరి ప్రకాష్ తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివభాగ్యరావు బహుజన రామగిరి ప్రకాష్ తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్‌గా రామగిరి ప్రకాష్ రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్, అసెంబ్లీ, జిల్లా, మండలాల్లో నాయకత్వాన్ని తయారు చేయాలని తద్వారా బహుజన రాజ్యాధికార ఆవశ్యకతను గుర్తించే విధంగా కృషి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్స్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ కోలా జనార్ధన్ రామగిరి ప్రకాష్ కు అభినందనలు తెలిపారు. రామగిరి ప్రకాష్ నియామకం పట్ల పలువురు బహుజనులు హర్షం వ్యక్తం చేశారు.

## అనీష్ ఖాన్ హత్య పై న్యాయ విచారణ చేయాలి: జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ నిరసన




మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి25, ప్రజాపాలన: బెంగాల్ లోని అలియా యూనివర్శిటీకి చెందిన విద్యార్థి కార్యకర్త అనీష్ ఖాన్ 18 ఫిబ్రవరి 2022న పోలీసులచే అతని ఇంట్లో దారుణంగా హత్య చేయబడ్డాడని దీనికి నిరసనగా ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా కమిటీ పిలుపుమేరకు మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంజిత్ కుమార్ మాట్లాడుతూ. అనీష్ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా గళం విప్పిన విద్యార్థి , ఇటీవల పలు యూనివర్సిటీ ఉద్యమంలలో పశ్చిమ బెంగాల్‌లోని విద్యార్థి సంఘం యొక్క దుస్థితి గురించి ఆందోళన వ్యక్తం చేస్తూ ముందంజలో ఉన్నాడని అన్నారు. విద్యార్థి సంఘం హక్కుల గురించి గళం విప్పిన అనీష్ మమతా బెనర్జీ ప్రభుత్వ విధానాలను విమర్శించినందుకే ఈ దారుణ హత్య చేశారని. ప్రశ్నించే నాయకులపై దాడులు ఆపాలని ఈ కష్ట సమయాల్లో అతని కుటుంబానికి అన్ని రకాల సహాయాన్ని అందిస్తామని అన్నారు. అనీష్ ఖాన్ యొక్క క్రూరమైన హత్యకు వ్యతిరేకంగా స్వరం పెంచడానికి దాని కోసం న్యాయ విచారణకు జరిగే వరకు పోరాటం చేస్తాం అని అన్నారు.

## ఉపకార వేతనాల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి



మంచిర్యాల బ్యూరో, ఫిబ్రవరి 25, ప్రజాపాలన :జిల్లాలో పెండింగ్లో ఉన్న ఉపకార వేతనాల ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్తో కలిసి మండల విద్యాధికారులు, ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనార్టీ కళాశాలలు, పాఠశాలల సంబంధిత ఉపకార వేతనాలపై జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపాళ్ళతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2020-21, 2021-22 విద్యా సంవత్సరాలకు సంబంధించి విద్యార్థుల దరఖాస్తులను పూర్తి స్థాయిలో సమర్పించాలని, దరఖాస్తు గడువు ముగుస్తున్నందున జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపాళ్ళు వారి విద్యార్థుల్లో పెండింగ్ స్కాలర్షిప్ దరఖాస్తులు సమర్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కళాశాలల వద్ద విద్యార్థుల సమర్పించిన స్కాలర్షిప్ దరఖాస్తు హార్డ్ కాపీలను విద్యార్థుల బయోమెట్రిక్ ప్రక్రియ పూర్తి చేయాలని, కళాశాలలు, పాఠశాలల్లో పెండింగ్లో ఉన్న రిజిస్ట్రేషన్లు క్రొత్తవి, పాతవి కలిపి, మీ-సేవ కేంద్రాల ద్వారా ఆధార్ కార్డు అథెంటికేషన్ చేయించి పూర్తి చేసిన దరఖాస్తులను సంబంధిత శాఖల కార్యాలయాలలో 3, 4 రోజులలోగా అందించాలని, ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున ప్రత్యేక డ్రైవ్ తీసుకొని ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. జిల్లాలో ఉన్న కళాశాలలు, పాఠశాలల వారిగా ఉపకార వేతనాలపై ప్రత్యేక కార్యక్రమంగా తీసుకొని సంబంధిత మండల విద్యాధికారులు వారి పరిధిలో ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి. రవీందర్రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమాధికారి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ హవేలిరాజు, ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపాళ్ళు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సాలెగూడలో సేంద్రియ పద్ధతి పై అవగాహన

### యువ ఫౌండేషన్ వారి 3 రోజుల శిక్షణ




ఆసిఫాబాద్ జిల్లా ఫిబ్రవరి 25 (ప్రజాపాలన, ప్రతినిధి) : మండలంలోని సాలే గూడ గ్రామంలో యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయంపై నేడు శుక్రవారం నుండి 3 రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెరాస రాష్ట్ర సహాయ కార్యదర్శి, జడ్పీటిసి ఫోరం అధ్యక్షులు అరిగెల నాగేశ్వర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెమికల్ మందులు వాడి పంటలు పండించడం వలన భూసారం తగ్గిన దిగుబడి తగ్గుతుందని, ఆహార పదార్థాలు కల్తీ అవ్వడం, ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు. కావున రైతులు సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేసి అధిక దిగుబడి సాధించి ఆదాయం రెట్టింపు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాలెగూడ సర్పంచ్వినోద్, సింగిల్విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్,పంచాయతీ సెక్రెటరీ,తెరాస నాయకులు రాము గౌడ్,తిరుపతమ్మ,సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన హంగులతో జిల్లా పరిషత్ కార్యాలయం

### ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి



వికారాబాద్ బ్యూరో 25 ఫిబ్రవరి ప్రజాపాలన : నూతన హంగులతో అన్ని సౌకర్యాలతో జిల్లా పరిషత్ కార్యాలయం ఏర్పాటు చేయబోతున్నట్లు ఎమ్మెల్సి పట్నం మహేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తో కలిసి నూతన కలెక్టర్ కార్యాలయం సమీపంలోని జిల్లా పరిషత్ కార్యాలయ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణానికి 10 కోట్ల వరకూ ఖర్చు అవుతుందని ఇప్పటికే 5.15 లక్షలు మంజూరు అయ్యాయని టెండర్ కూడా పూర్తయినట్లు ఆయన తెలిపారు. సోమవారం రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సబితా ఇంద్రారెడ్డి చేతులమీదుగా శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఎమ్మెల్యేలు హాజరవుతారన్నారు. ప్రస్తుతం మండల పరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న జెడ్ పి భవనాన్ని ఇక్కడికి మార్చి ఆ భవనాన్ని మండల పరిషత్ కు అప్పగిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఇఓ జానకి రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ల పల్లి మంజుల రమేష్ వైస్ చైర్ పర్సన్ షంషాద్ బేగం జెడ్ పి టి సి మాజీ చైర్మన్ ముత్తహార్ షరీఫ్ ప్రజా ప్రతినిధులు అధికారులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నార

## రాష్ట్ర కమిటీ విస్తృత సమావేశాలను జయప్రదం చేయండి: టియస్ యుటియఫ్




బోనకల్, ఫిబ్రవరి 25 ప్రజా పాలన ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ విస్తృత సమావేశాలు విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. బోనకల్ మండల కేంద్రము లో గురువారం గోడప్రతులను ఆవిష్కరించారు . ఈ నెల 27,28తేదీలలో నాగర్ కర్నూల్ లో జరుగనున్న రాష్ట్ర కమిటీ విస్తృత సమావేశాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశాలకు వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి, క్రీడల మంత్రి శ్రీనివాస గౌడ్ , ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ప్రొఫెసర్ నాగేశ్వర్, మాడభూషి శ్రీధర్ తదితరులు హాజరువుతున్నారని తెలియజేశారు. పిఆర్సి బకాయిలు ఏక మొత్తంగా చెల్లించాలని, బదిలీలు, ప్రమోషన్లు చేపట్టి, ఖాళీ పోస్టులను టిఆర్టీ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి.ప్రీతం, మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, కోశాధికారి, పి.పుల్లారావు, ఉపాధ్యక్షులు కే రమేష్, పి.గోపాల్ రావు, సధాబాబు, టీ. లక్ష్మి, , అరుణ కుమారి, శశి కుమార్, చెన్నారావు,, నాగమణి, ఉషాకిరణ్, ఎంసిఆర్ చంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వాహనాల్లో ప్రైవేటు ఇంధనమా ?





ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 25 ప్రజా పాలన ప్రతినిధి : ప్రభుత్వ బస్సులు ప్రైవేటు ఇంధనం ఇబ్రహీంపట్నం ఇండియన్ ఆయిల్ ఖానాపూర్ దగ్గర రాత్రి 9 గంటల సమయంలో ప్రభుత్వ వాహనాలకు సప్లై చేయడం కోసం ఆర్టీసీ బస్సులకు పంపిణీ చేయడం కోసం ఇంధనం సప్లై ప్రైవేట్ బంకులను ఆశ్రయించడం తో డి ఎం బాబూరావు ను సంప్రదించగా ఇది రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ బ్యాంకుల్లో కొనుగోలు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం జీవో ఇచ్చిందని తెలిపారు దీనికి సంబంధించిన ప్రభుత్వ సర్కులర్ ను మీడియా ప్రశ్నించగా డి ఎం బాబు నాయక్ పెట్రోల్ బంక్ నుండి సమాధానం చెప్పకుండా వెళ్ళిపోయారు ఈ విషయంలో ప్రైవేట్ బ్యాంకుల నుండి ఇంధన కొనుగోలు చేయడం ఇబ్రహీంపట్నం లో ఇదే మొదటిసారి గా ప్రభుత్వ బ్యాంకులు ఏమైనట్టు?

# ప్రజారోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి




భీమవరం, ఫిబ్రవరి 25 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రజారోగ్యవే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో 3లక్షల 14 వేల రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను 16 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో లేని వ్యాధులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా వైద్యం అందజేస్తున్నామని ప్రజలు ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు వెళ్ళినప్పుడు ఈ పథకంపై అవగాహన కల్పించుకోవాలని అన్నారు. కొన్ని కార్పొరేట్ ఆసుపత్రులు ఆరోగ్యశ్రీలో ఉన్న వ్యాధులకు కూడా ఆరోగ్యశ్రీలో లేనట్లు చెబుతూ బాధితులవద్ద నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలుస్తుందని కావున ప్రజలు ఆరోగ్యశ్రీలో ఉన్న వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఆరోగ్యశ్రీలో ఉన్న వ్యాధులకు సంబంధించి ప్రభుత్వం ఎంపిక చేసిన కార్పొరేట్ ఆస్పత్రులకు వెళ్లి ఉచితంగా వైద్యం చేయించుకోవాలని ఒకవేళ డబ్బులు ఖర్చుచేసి వైద్యం చేయించుకుంటే అటువంటి వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం వర్తిస్తుందని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకానికి ముఖ్యమంత్రి జగన్ వేల కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నారని శాసనసభ్యులు తెలిపారు.

## రాజమండ్రి ఎంపీ కార్యాలయం నందు వచ్చిన ప్రజలను, నాయకులను, అధికారులను కలసిన ఎంపీ భరత్...



రాజమండ్రి :ప్రజాపాలన ప్రతినిధి : రాజమండ్రి స్థానిక ఎంపీ కార్యాలయం నందు వచ్చిన వారందిరిని కలసి మాట్లాడిన రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు, వైస్సార్సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్ శ్రీ మార్గాని భరత్. వచ్చిన ప్రతీ అర్జీని పరిశీలించి పరిష్కరించిన ఎంపీ భరత్,సి.ఎం.ఆర్.ఎఫ్. అర్జీలకు వెంటనే తన ఎంపీ లెటర్ జతచేసి తాడేపల్లి కు పంపవలసిందిగా తన వ్యక్తిగత సిబ్బందిని ఆదేశించారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన జాబ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీమతి సుమలత ఎంపీ భరత్ ను మర్యాదకపూర్వకముగా కలసి రాబోయే రోజులలో నిరుద్యోగ యువతీ యువకులకు ట్రైనింగ్ మరియు ప్లేస్మెంట్స్ వచ్చే విధముగా ప్రణాళికలను తయారు. చేస్తున్నామని, జాబ్ మేళాలు రాజమండ్రి లో నిర్వహిస్తే రాజమండ్రి చుట్టుపక్కల గల నిరుద్యోగ యువతకు మేలు జరుగుతాది అని ఎంపీ భరత్ తెలిపారు. రూరల్ మండల పరిషత్ అధికారిణి రత్నకుమారి, ఎంపీ భరత్ ను కలసి రూరల్ నియోజక వర్గం లో పలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హద్దు మీరితే నగర బహిష్కరణ



రాజమహేంద్రవరం :ప్రజాపాలన ప్రతినిధి : నగరంలో రౌడీ షీటర్ల ఆగడాలు పెచ్చుమీరుతోన్న నేపథ్యంలో శుక్రవారం స్థానిక రాజమహేంద్రవరం అర్బన్ జిల్లా ఎస్పీ శ్రీ ఐశ్వర్య రస్తోగి ఆదేశాల మేరకు అర్బన్ జిల్లా పరిధిలో రౌడీ షీటర్లలు, బ్లేడ్ బ్యాచ్ వ్యక్తులకు అర్బన్ జిల్లాలోని సెంట్రల్ జోన్ పరిధిలో డిఎస్పీ శ్రీ జె.వి సంతోష్.,సౌత్ జోన్ పరిధిలోడిఎస్పీ కుమారి యం.శ్రీలత., ఈస్ట్ జోన్ పరిధిలో అడిషనల్ ఎస్పీ శ్రీ ఎ.టి.వి.రవికుమార్ మరియు నార్త్ జోన్ పరిధిలో డిఎస్పీ శ్రీ కె.వెంకటేశ్వర రావు మరియు సి.ఐలు, యస్.ఐల సమక్షంలో తమ పోలీసు స్టేషన్ పరిదిలో ఉన్న ముఖ్యమైన రౌడీ షీటర్లలు మరియు బ్లేడ్ బ్యాచ్ వ్యక్తులను పిలిచి వార్నింగ్ ఇచ్చారు. రౌడీ షీటర్లలు మరియు బ్లేడ్ బ్యాచ్ వ్యక్తులు తమ ప్రవర్తన మార్చుకోవాలని సూచించారు. చట్టాన్ని అతిక్రమించి నేరాలు, దౌర్జన్యాలు, అక్రమాలు, బెదిరింపులకు సంబంధించి ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని గట్టిగా హెచ్చరించారు. వారు ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన, దౌర్జన్యాలు, సెటిల్మెంట్లకు పాల్పడిన వారిని ఉపేక్షించేది లేదని, అట్టి వారిని నగర బహిష్కరణ చేయడానికి కూడా వెనకాడమని తెలియజేసినారు అంతే కాకుండా, తమ పరవర్తన మార్చుకొనని వ్యక్తులపై (పీడీ యాక్ట్ ప్రేవెంటివ్ డిటెన్షన్ యాక్ట్) క్రింద కేసులు నమోదు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## గ్రామ ప్రదమ పౌరులకు గుర్తింపేది: సందిపూడి సర్పంచ్ ఆవేదన



ఆలమూరు (ప్రజాపాలన ప్రతినిధి) : గ్రామ సర్పంచ్ లేకుండానే గ్రామములో వైస్సార్సీపీ నాయకులు సంక్షేమ పథకాలను పంపిణి చేస్తున్నరని సందిపూడి గ్రామ సర్పంచ్ తోట భవాని వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రొటోకాల్ పాటించకుండా రాజ్యాంగ బద్దంగా గెలిచిన వారిని కనీస సమాచారం ఇవ్వకుండా అవమాన పరిచే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇంత జరుగుతున్నా ఉన్నత అధికారులకు స్థానిక ఎమ్మెల్యే వారికి తెలియడం లేదా, లేకపోతే వారికి తెలిసే ఇదంతా జరుగుతుందా అని ప్రశ్నించారు. మేము అందరినీ గౌరవించుకుంటూ వెళుతున్నా సరే ప్రతీ విషయములో మమ్మల్ని తగ్గించే విధంగా ఇలాంటి తప్పుడు చర్యలు చేస్తున్నరన్నారు.దీనిపై సమాధానం వచ్చేవరకు న్యాయపోరాటానికైనా సిద్ధపడతామన్నారు.

## లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



పెనుగంచిప్రోలు ఫిబ్రవరి 25 ప్రజాపాలనప్రతినిధి: గ్రా మంలో లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ జోసెఫ్ పాల్ నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతి ధిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ జగ్గయ్యపేట శా సనసభ సభ్యులు సామినేని ఉ దయభాను పాల్గొని కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అ యనమాట్లాడుతూ పెనుగంచి ప్రోలు పట్టణంలో ప్ర జలకు స్వచ్ఛందంగా సేవలు అందించేందుకు లైఫ్ ఛారిటబుల్ ట్రస్ట్ ప్రారంభించడం అభినందనీయమ ని, ఇటువంటి మంచి కార్యక్రమంలో పాల్గోనడం సం తోషంగా ఉందని, పేదలకు సేవ చేయాలి అనే ఉద్దే శ్యం రావడమే చాలా గొప్ప కార్యంఅని,ఈ సంస్థ ద్వా రా రాబోయే రోజుల్లో మరిన్ని సేవ కార్యక్రమాలు జర గాలని, దానికి సంస్థ నిర్వాహకులు గట్టిగా ప్రయత్నం చేయాలని, వారికి ఎటువంటి సహాయం కావాలన్న త ప్పకుండా మమ్మల్ని సంప్రదించవచ్చు అని,సేవ చే యాలన్న లక్ష్యం తో ముందుకు వచ్చిన లైఫ్ చారిట బుల్ ట్రస్ట్ వారికి ప్రత్యేక అభినందనలు అని అలాగే ఈ ట్రస్ట్ వారికి నావంతుగా 25వేల రూపాయలు స హాయం అందిస్తున్నని అలాగే ఆశ్రయం లేని వృద్ధుల కు ఈ ట్రస్టు ద్వారా ఆశ్రయం కల్పించే ఏర్పాటు చే యాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చెర్మెన్ తన్నీరు నాగేశ్వరరావు, జడ్పీటీసీ ఉట్ల నాగమణి, ఎంపీపీ మార్కాపుడి గాంధీ,సర్పంచ్ వే ల్పుల పద్మ రవి,రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బ త్తుల రామారావు, రాష్ట్ర పుసాల కార్పొరేషన్ డైరెక్టర్ చేని కుమారి,మండల పార్టీ అధ్యక్షులు ఉట్ల నాగేశ్వర రావు,సుబ్బాయి గూడెం సర్పంచ్ వెంకటేశ్వర్లు,మం డల సమాఖ్య అధ్యక్షురాలు రాణి,మాజీ ఎంపిపి గు డపాటి శ్రీను,మాజీ మున్సిపల్ చెర్మెన్ ముత్యల వెంక ట చలం ,మండల వైస్ఎంపిపి వాసు,పెనుగంచిప్రోలు అమ్మవారి దేవాలయ చెర్మెన్ ఇంజం కేశవరావు,మం డల ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి



నరసాపురం, ఫిబ్రవరి 25 (ప్రజాపాలన ప్రతినిధి) : నియోజకవర్గంలో మట్టి పూడిక పనులు పూర్తయిన లేఅవుట్లలో గృహ నిర్మాణాలను ప్రారంభించాలని ఇప్పటికే ప్రారంభమైన ఇండ్ల నిర్మాణాలను మరింత వేగవంతం చేయాలని శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో జగన్నన్న ఇండ్ల నిర్మాణాలపై గృహ నిర్మాణ శాఖ అధికారులతో నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ నియోజవర్గంలో గృహ నిర్మాణాల లేఔట్లకు సంబంధించి అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి నిధులు ఇబ్బందిలేదని అప్రోచ్ రోడ్ల నిర్మాణం వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. ఇంకా లెవిలింగ్ పూర్తికాని లేఅవుట్ల పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. పూడిక పనులు పూర్తయిన లేఔట్లలో వెంటనే గృహనిర్మాణాల ప్రారంభించాలని ఆయన అన్నారు. నియోజకవర్గంలో మండలాలు వారిగా జగనన్న కాలనీలపై ప్రగతిని ఆయన ఆరా తీశారు. ప్రతిరోజూ క్షేత్ర స్థాయిలో పర్యటించి పనులు వేగవంతం చేయాలని వాతావరణం అనుకూలంగా ఉందని ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చెయ్యాలని అన్నారు. ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న వారికి బిల్లులను త్వరితగతిన మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని శాసనసభ్యులు అధికారులకు ఆదేశాలు జారీచేశారు. లబ్ధిదారులతో మాట్లాడి వెంటనే గృహనిర్మాణాకి బేస్మెంట్ వేసుకుని ఇండ్ల నిర్మాణం ప్రారంభించే విధంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులను ప్రోత్సహించాలని సూచించారు. కాలనీలలో పూర్తిస్థాయిలో మౌళిక సదుపాయాలు కల్పించడానికి అన్ని చర్యలు తీసుకుంటామని, లబ్ధిదారులు ముందుకు రావాలని అధికారులు దగ్గర ఉండి పనులు వేగవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ సమీక్షలో హౌసింగ్ డి.ఈ, నరసాపురం అర్బన్, రూరల్, మొగల్తూరు రూరల్ ఏ.ఈలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## హిందూ మాదిగల అన్నదాన సత్ర వితరణ




నరసరావుపేట :ప్రజాపాలన :మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి దేవస్థానం పరిధిలోని మాతంగముని హిందూ మాదిగల అన్నదాన సత్రము నందు 5 వేల మందికి పైగా మాదిగ భక్తులకు అన్నదాన ప్రసాద వితరణను నిర్వహిస్తున్నట్లు అన్నదాన సత్రం నిర్వాహకులు జీవి.విగ్నేశ్వర స్వామి, చైర్మన్ పాలే పోగు నాగేశ్వరరావు, కార్యదర్శి అడపా రవిబాబు, కోశాధికారినూతక్కి, నాగేశ్వరరావు, న్యాయవాది మల్లెల అశోకు తెలిపారు. నరసరావుపేట విజయా రెసిడెన్సీ లో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ హాజరవుతున్నారని తెలిపారు. త్రికోటేశ్వర స్వామి వారిని దర్శించుకునే మాదిగ భక్తులు మాదిగల అన్నదాన సత్రం అన్నప్రసాద వితరణ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగల నాయకులు మానికొండ శ్రీనివాసు, జూపూడి ప్రసాదు, అట్లూరి విజయ్ కుమార్, పేరి పోగు దాస్ ప్రకాష్,కందుల హిజ్రా, పోగులూరి విజయ్ కుమార్, బొమ్ము జయరావు తదితరులు పాల్గొన్నారు.

## రాజమండ్రి మార్గాని ఎస్టేట్స్ లో చిల్డ్రన్స్ కప్ 2022 క్రికెట్ టోర్నమెంట్ సీజన్ - 3




రాజమహేంద్రవరం:ప్రతినిధి: రాజమండ్రి మార్గాని ఎస్టేట్స్ లో జరుగుతున్న చిల్డ్రన్స్ కప్ 2022 క్రికెట్ టోర్నమెంట్ సీజన్ – 3 బాలికల లిటిల్ ఛాంప్స్ ను కలసిన రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు, వైస్సార్సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్ శ్రీ మార్గాని భరత్. రాజమండ్రి నగర పరిధిలోని అన్ని పాఠశాల్లనుండి పాల్గొంటున్నారు. విద్య తో పాటు క్రీడలలో కూడా రాణించి, రాష్ట్ర మరియు దేశానికి ప్రాతినిధ్యం వహించే విధముగా ఉండాలని ఎంపీ భరత్ కోరారు. బాలికల తో పాటు ఎంపీ భరత్ క్రికెట్ ఆడి పిల్లలను ఉత్సాహపరిచారు.నేటి బాలికలు చదువులో ఎంతో రాణిస్తున్నారని, ఈ చిన్న పిల్లలు భవిష్యత్తులో మంచి స్థాయికి చేరాలి అది విద్యలో అవ్వొచ్చు లేదా క్రీడలలో కావొచ్చు అని ఎంపీ భరత్ అన్నారు.ఈ టోర్నమెంట్ నిర్వాహకులు వై.దివాకర్, కిరణరాజు, సాయిరాం ని ఎంపీ భరత్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## నాలుగు కోట్లతో కబేళా నిర్మాణం: జాంపేట అహలే హదీస్ మస్జిద్ నందు ఎంపీ భరత్...



రాజమహేంద్రవరం : ప్రజాపాలన ప్రతినిధి :సుమారు 40 సంవత్సరాల నుండి అభివృద్ధి కి నోచుకోని కబేళా సమస్య పరిష్కారం చేస్తానని రాజమండ్రి అహలే హదీస్ మస్జిద్ నందు ఖురేషి సోదరులతో కలసి మాట్లాడి నాలుగు కోట్లు సాంక్షన్ చేయించిన రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు, వైస్సార్సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్ మార్గని భరత్. ఈ పవిత్రమయిన మసీదు కు వచ్చి ముస్లిం సోదరులను కలవడం చాలా ఆనందముగా ఉందని, ఈ కబేళా కు నా సహకారం ఇవ్వడానికి గల ముఖ్యకారణం నేను కూడా మీలో ఒకడు అని, ఎప్పుడు అయిన నా ముస్లిం సోదరులకు ఏ కష్టం వచ్చినా వాటిని పరిష్కరించడానికి నేను ఎప్పుడు ముందర ఉంటానని ఎంపీ భరత్ అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ కో ఆర్డినేటర్ శ్రీ చందన నాగేశ్వరావు, ఖురేషి జమాత్ మరియు కమిటీ సోదరులు హబీబుల్లా, అసదుల్లా, నిజాం వైసీపీ నాయకులు, రమీజ్, అక్రమ్, షబ్బీర్, మరియు సామజిక సంస్కర్త శ్రీ అమీర్ బాషా పాల్గొన్నారు.

## సిరిసిల్లలో అపారల్ మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమ..

(మొదటి పేజీ తరువాయి)

ఈ పార్కును ప్రభుత్వం అభివృద్ధి చేయనున్నది.బెంగళూరుకు చెందిన టెక్స్పోర్ట్ కంపెనీ 1978 నుంచి అపారల్ రంగంలో కార్యకలాపాలను నిర్వహిస్తున్నది. విదేశీ ఎగుమతులే ప్రధానంగా రెడీమేడ్ దుస్తుల వ్యాపారంలో దీర్ఘకాలంగా పనిచేస్తున్నది. సంవత్సరానికి 17 మిలియన్లకు పైగా గార్మెంట్స్‌ను కంపెనీ ఉత్పత్తి చేస్తున్నది. ఇప్పటికే కంపెనీకి దేశవ్యాప్తంగా 19 ప్రాంతాలలో రెడీమేడ్ మ్యానుఫ్యాక్చరింగ్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. కంపెనీ సుమారు రూ. 620 కోట్ల వార్షిక ఆదాయంతో దేశవ్యాప్తంగా 15 వేల మందికి పైగా కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నది.తెలంగాణ ప్రభుత్వం నిర్మాణం చేస్తున్న సిరిసిల్ల అపారెల్ పార్కులో 7.42 ఎకరాల స్థలంలో టెక్స్పోర్ట్ కంపెనీ తన ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనున్నది. ఈ ఫ్యాక్టరీ నిర్మాణం ద్వారా సుమారు 2 వేల మందికి ఉపాధి లభించే అవకాశం ఉన్నది. సుమారు 60 కోట్ల రూపాయలతో ఈ ఫ్యాక్టరీ నిర్మాణం జరగనున్నది.ఈ మేరకు మంత్రి కేటీఆర్ సమక్షంలో కంపెనీ ప్రభుత్వంతో ఒప్పందాన్ని కుదుర్చుకుంది. తెలంగాణ రాష్ట్ర చేనేత, జౌళి కమిషనర్ శైలజ రామయ్య, కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ నరేంద్ర డి గోయెంకా అవగాహన ఒప్పందాన్ని మార్చుకున్నారు. సిరిసిల్లలో ప్రభుత్వం నిర్మిస్తున్న అపారల్ పార్కులో పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చిన కంపెనీకి మంత్రి కేటీఆర్ స్వాగతం తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి రాష్ట్రంలో టెక్స్టైల్ పరిశ్రమ అభివృద్ధికి, టెక్స్టైల్ రంగంలో పనిచేస్తున్న నేతన్నల సంక్షేమానికి, వృత్తి నైపుణ్యం పెంపుదలకు అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు మంత్రి కేటీఆర్ ఈ సందర్భంగా తెలిపారు. టెక్స్పోర్ట్ కంపెనీ పెట్టే పెట్టుబడి వల్ల 2 వేల మందికి నేరుగా ఉద్యోగాలు లభిస్తాయని అన్నారు. కంపెనీ సాధ్యమైనంత త్వరగా పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు అన్ని రకాలుగా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.సిరిసిల్లలోని నేతన్నల నైపుణ్యం, ఇక్కడి అవకాశాలను దృష్టిలో ఉంచుకొని అక్కడే ఈ ఫ్యాక్టరీ పెట్టేందుకు నిర్ణయం తీసుకున్నామని టెక్స్పోర్ట్ కంపెనీ ఎండీ గోయెంకా తెలిపారు. స్థానికులకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా తమ కంపెనీ ఏర్పాటు ఉంటుందని మంత్రి కేటీఆర్‌కు తెలిపారు.

## వైసిపి నాయకులు అరెస్టు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి 25:గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి శ్రీకాంత్, పార్టీ నాయకులు మంత్రి పేర్ని నాని కు వినతి పత్రం ఇచ్చేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకొని టూటౌన్ పోలీస్ స్టేషన్ తరలించారు. నేడు భీమ్లా నాయక్ సినిమా విడుదల రోజు కావడంతో ఇటువంటి అవాంఛనీయ సమస్యలు తలెత్తకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. గుడివాడ టూ టౌన్ పోలీస్ కు వచ్చిన కృష్ణా జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ పరిస్థితిని పరిశీలించి, వెళ్లిపోయారు. జనసేన నేతల అరెస్టు విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కటారి ఈశ్వర్ కుమార్ పోలీస్ స్టేషన్ కు చేరుకొని, పార్టీ శ్రేణులకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా అరెస్టు చేసిన పార్టీ నాయకులను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జనసేన కార్యకర్తలతో కలిసి, మాజీ మంత్రి కటారి ఈశ్వర్ కుమార్ పోలీస్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. బూరగడ్డ శ్రీకాంత్ తో పాటుగా అరెస్ట్ చేసిన జనసేన నాయకులను, పోలీసులు విడుదల చేయడంతో కటారి ఆందోళన విరమించారు. తమ సమస్యపై ప్రజాస్వామ్య పద్ధతిలో వినతిపత్రం ఇచ్చేందుకు ప్రయత్నించిన తమను అరెస్టు చేయడం దారుణమని శ్రీకాంత్ ఖండించారు.


**THE MERCANTILE CO-OP URBAN BANK (SECUNDERABAD) LIMITED**

TRUST • SERVICE ESTD. 1999

*(Estd. 1999- Regd.No. TA 1448)*

**#2-2-150, 2nd Floor, M.G. Road, Secunderabad-500 003, Ph: 040-2772 0817, Mob: 76610 85222, E-mail:info@themercantilebank.com/ ceo@themercantilebank.com, Website: www.themercantilebank.com**

**NOTICE OF GENERAL BODY MEETING**

Notice is hereby given that the General Body Meeting of the "THE MERCANTILE CO-OPERATIVE URBAN BANK (SECUNDERABAD) LTD., [Regd. No. 1448] M.G. Road, Secunderabad will be held on Monday, the 14th MARCH, 2022 at 3.00 P.M. at the Bank premises to transact the following agenda items.

**AGENDA**

1) To confirm the minutes of the General Body Meeting held on 13thAugust 2021.
2) To review / confirm the admission of New Members, Issue of Shares and refund of Share Capital from 1st August, 2021 to 28th Februuary, 2022.
3) Review of Budget performance for the year 2021-22.
4) To Approve Budget for the Financial Year 2022-2023.
5) To Confirm Bad Debts, Accounts Written-off and Provisions to be made for the current F.Y. 2021-22.
6) To confirm the investments made from 1st April 2021 to 28th Februuary, 2022.
7) To confirm the appointment of Statutory Auditors for the Financial Year 2021-22.
8) To confirm Introduction of POS / MICRO ATM facilities.
9) Any other matter with the permission of the Chair.

All the members are requested to attend the General Body Meeting.

**(BY ORDER OF THE BOARD OF DIRECTORS)**

**Sd/-**

**Place : Secunderabad** **(A.RAJESWARA RAO)**

**Date : 26th February, 2022** **Chief Executive Officer**

ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 26, ఫిబ్రవరి 2022

## బయ్యారం స్టీల్ ప్లాంట్‌ను వ్యతిరేకించండి

ఖనిజ సంపద ఉత్పత్తిలో మన దేశం ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉంది. దేశం మొత్తంలో 90 రకాల ఖనిజాలు దొరుకుతున్నాయి. ఇందులో 90 శాతం మినరల్ బెల్ట్‌గా పిలువబడే మధ్య భారతంలోని మూల ఆదివాసీలు అత్యధికంగా నివసించే ఏడు రాష్ట్రాల పరిధిలోనే ఉన్నాయి. మనదేశంలో లభించే ఖనిజాలన్నింటిలో అత్యధికంగా లభించేది ఇనుమే. దీనిని మన పాలకులు సామ్రాజ్యవాద దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. అందుకే ఈ సంపదను తవ్వి తీస్తున్నారు తప్ప, దేశ ప్రయోజనాలకు కాదు. వెలకట్టలేని ఈ సంపదనంతా దోచుకోవడానికే రాజ్యాంగం చట్టాలలో పొందుపరచబడ్డ మూల ఆదివాసీల హక్కులన్నింటినీ కాలరాస్తున్నారు. ఈ క్రమంలోనే బయ్యారం గనులు, స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలనే నాటకాన్ని కెసిఆర్ ప్రభుత్వం మరోసారి రక్తి కట్టిస్తోంది. గోదావరి లోయలో మాఫియాల రాజ్యాన్ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తోంది. 1953లో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అంచనా ప్రకారం 70వేల లక్షల కోట్ల విలువచేసే 12వేల కోట్ల టన్నుల ముడి ఇనుము సంపద ఖమ్మం జిల్లాలోని బయ్యారం, వరంగల్ జిల్లాలోని గూడూరు, కరీంనగర్ జిల్లాలోని భీమదేవరపల్లి ప్రాంతాలలోని లక్షాయాభైవేల ఎకరాలలో విస్తరించి ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడకముందే హైదరాబాద్ రాష్ట్రం కొనసాగుతున్నప్పుడే ఈ సంపదను దోచుకుపోవడానికి ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. కృష్ణా, నెల్లూరు జిల్లాలకు చెందిన చౌదరీ మైనింగ్ కంపెనీ నేటి బయ్యారం, ఇర్సులాపురం గ్రామాల్లో 2500 ఎకరాల భూమిని 'లీజుకు' తీసుకుని ముడి ఖనిజాన్ని విదేశాలకు తరలించారు. ఈ దోపిడీ 1969 వరకు నిరాటంకంగా కొనసాగి తెలంగాణ తొలిదశ ఉద్యమం, మూల ఆదివాసీల పోరాటాల ప్రభావం వల్ల తాత్కాలికంగా ఆగిపోయింది. ప్రజల పోరాటాలను చల్లబర్చడానికి అప్పటి ప్రభుత్వం ఇక్కడి ఖనిజాన్ని వినియోగించడానికి 1974లో పాల్వంచలో ఏపీ స్టీలు ఫ్యాక్టరీ ఏర్పాటుచేసింది. అది 1976లో ఉత్పత్తిని ప్రారంభించింది. ఖనిజం కొరత, నష్టాలొస్తున్నాయనే సాకుతో ఈ ఫ్యాక్టరీని 1994లో మూసివేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు రాజశేఖర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వాలు అంతర్గత వలస దోపిడీ పథకంలో భాగంగానే బయ్యారం ఉక్కును విశాఖ స్టీల్ ప్లాంట్‌కు తరలించే కుట్రలు చేశాయి. రాజశేఖర్ రెడ్డి అల్లుడు బ్రదర్ అనిల్‌కు బినామీ అయిన కొండల్‌రావుకు దఖలు పరుస్తూ ఊరూ పేరూ లేని రక్షణ స్టీల్‌కు కట్టబెట్టారు. దీంతో పాటు విశాఖ అటవీ ప్రాంతంలోని బాక్సైట్ గనులను జిందాల్ సౌత్ వెస్ట్ కంపెనీ, అనార్క్ అల్యూమినియం లిమెటెడ్, నాల్కో కంపెనీలకు కట్టబెట్టారు. ఈ ప్రాంతాల సంపదను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడానికి 2010లో జీఓ ఇచ్చారు. అదే ఏడాది నేషనల్ మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ రూ.200 కోట్ల సహాయాన్ని ప్రకటించి మూసివేసిన పాల్వంచలోని స్టీల్ ప్లాంట్‌ను తెరవమంటే ఈ ప్రభుత్వాలే నిరాకరించాయి. దీన్నిబట్టి ముడిసరుకు కొరత వల్లే పాల్వంచ ఫ్యాక్టరీని మూసివేశామనే ప్రభుత్వాల వాదన పచ్చి అబద్ధమని తేలింది. తెలంగాణా రాష్ట్ర ఉద్యమ ఉధృతి వల్లే బయ్యారం గనుల లీజును రద్దు చేశారు. నేటి కెసిఆర్ ప్రభుత్వం బయ్యారం గనులతో మొదలుపెట్టి మొత్తం గోదావరి లోయలోని ఖనిజ సంపదను, భూమి, నీరు, అడవి, గుట్టలు, పర్యావరణాన్ని అంతకంటే ముఖ్యంగా ఇక్కడి మూలఆదివాసీల జీవితాలను పరాయికరించి ధ్వంసం చేసే కుట్రలు చేస్తోంది. హరితహారం పేరుతో దశాబ్దాలుగా మూలవాసులు, గిరిజనులు, ఇతరులు సాగు చేసుకుంటున్న భూముల నుంచి హింసాత్మక దాడులతో వారిని తరిమేసే ప్రయత్నం చేస్తోంది. కెసిఆర్ ప్రభుత్వం కూడా సామ్రాజ్యవాద బహుళజాతి కంపెనీలకు మన సంపదను దోచిపెట్టే ప్రపంచీకరణ,- ప్రైవేటీకరణ పథకాలనే అమలు జరుపుతున్నది. ఇంత విస్తృత ప్రాంతంలో సంపదను తవ్వితీసి ఎగుమతి చేసే క్రమంలో పదివేల ఉద్యోగాలు వస్తాయంటున్నారు. ఇందులో స్థానిక మూల ఆదివాసీలకు దక్కే ఉద్యోగాలెన్నో తెలియదు. పైగా తవ్వితీసే వనరులను స్థానిక ప్రజల అవసరాల అభివృద్ధికి ఉపయోగించకుండా 'పారిశ్రామిక అభివృద్ధి జాతీయ అభివృద్ధి' పేరుతో ప్రైవేట్ సంస్థలకు, పరాయి దేశాలకు ఎగుమతి చేయడం సామ్రాజ్యవాద అభివృద్ధి నమూనానే. భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్డ్ నిబంధనలను కాలరాసి గోదావరిలోయ ప్రాంత ఉక్కును విచ్చలవిడిగా తవ్వుకుపోవడానికి కెసిఆర్ ప్రభుత్వం ఆడుతున్న నాటకాలన్నీ ఈ ప్రాంతాన్ని ఆదివాసీయేతర ప్రాంతంగా మార్చే కుట్రల్లో భాగమే. ఆంధ్ర, తెలంగాణ జిల్లాల్లోని డీనోటిపై చేసిన వేలాది మూల ఆదివాసీ గ్రామాలను షెడ్యూల్ ప్రాంతాల్లో కలపకుండా ఉండటం ఈ కుట్రల కొనసాగింపే. అందుకే మూల ఆదివాసీలు సంఘటితమై పోరాటాలు చేస్తున్నారు. విధ్వంసక పథకాలను, మూల ఆదివాసీల పట్ల వివక్షను అంతం చేయడానికి ప్రజానుకూల శక్తులన్నీ వారితో కలవాలి. వ్యక్తిగత లాభాలే పరమావధిగా సంపదలను కొల్లగొట్టుకుపోయే ఏ సంస్థ అయినా, ప్రభుత్వమైనా సమాజానికి, పర్యావరణానికి తీవ్ర విఘాతం కలిగించేవే. కాబట్టి మూల ఆదివాసీలను పరాయీకరించే ప్రభుత్వ మైనింగ్ పాలసీలో మార్పుకోసం, బయ్యారం గనుల తవ్వకం, ఇనుమును శుద్ధి చేసే స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కుట్రలకు వ్యతిరేకంగా పోరాడాలి.

# యోగీ సర్కార్‌కే మళ్లీ అధికారం!




అయోధ్య. అభిరాముడు అవతరించిన నెలవు. ఈ పట్టణంలోని హనుమాన్ గఢి ఆలయం నుంచి రామ జన్మభూమి క్షేత్రానికి వెళ్లే ఒక సన్నని సందులోని స్థానిక దుకాణదారులు దుఃఖభరితులై ఉన్నారు. కారణమేమిటి? అయోధ్యను వైభవోజ్వలంగా నవీకరించేందుకు పట్టణ పురపాలక సంఘం సంకల్పించింది. ఇందులో భాగంగా చేపట్టనున్న రోడ్ల వెడల్పు కార్యక్రమంలో ప్రస్తావిత ఇరుకు బాటలోని దుకాణాలను కూల్చివేయాలని పురపాలక సంఘం నిర్ణయించింది. 'ఇక్కడ మేము దశాబ్దాలుగా ఉన్నాము. ఇప్పుడు ఇటువంటి నిర్ణయాన్ని మమ్ములను సంప్రతించకుండానే తీసుకున్నారని ఒక దుకాణదారుడు వాపోయాడు. సరే, ఇంతకూ మీరు ఎవరికి ఓటు వేస్తారని ఆ వ్యాపారిని నేను ప్రశ్నించాను. 'ఓట్ తో బీజేపీ కొ పడేగా సర్, వితౌవుట్ మోదీజీ, యోగీజీ ఇక్కడ రామాలయం ఉండేదే కాదు. ఆస్త (విశ్వాసం) భీ ఇంపార్టెంట్ హై!' అని ఆ దుకాణదారుడు అమోఘంగా ప్రతిస్పందించాడు. పల్లెసీమ. కాన్పూర్‌కు సమీపంలో ఉన్న ఒక గ్రామంలో గరమ్ చాయ్‌ను ఆస్వాదిస్తూ కుర్మి కులస్తులైన రైతులతో సంభాషించాను. డీజిల్, వంటగ్యాస్ ధరల పెరుగుదల, దారితప్పిన పశువులతో తమ పంట పొలాలకు వాటిల్లుతున్న నష్టాల గురించి ఆ గ్రామీణులు తల్లడిల్లిపోతున్నారు. 'మెహంగాయీ బఢ్ గయీ హై' అంటూ వారు ఒక నిట్టూర్పు విడిచారు. అయితే వెన్వెంటనే తమ ఓటు బీజేపీకేనని స్పష్టంగా చెప్పారు. 'యోగీజీ ప్రభుత్వం చాలా నెలలుగా మాకు నిత్యావసర సరుకులను ఉచితంగా ఇస్తుందని' వారు సంతోషంగా చెప్పారు. సరే, ఆ ఉచిత రేషన్ ప్యాకెట్లపై ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి బొమ్మలు విధిగా ఉంటాయనే విషయాన్ని మీకు ప్రత్యేకంగా చెప్పాలా?లక్నో. ఒక ఫుడ్ బజార్‌లో పలువురు యువజనులతో ఎన్నికల పరిణామాలపై మాటా మంతీ జరిపాను. నగరంలో ఉద్యోగావకాశాలు కొరవడడంతో తాము చాలా ఇబ్బందులు పడుతున్నామని వారు అంగీకరించారు. 'నేను ఒక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ను. అయితే ఇక్కడ లక్నోలో ఒకే ఒక్క హెచ్‌సిఎల్ క్యాంపస్ మాత్రమే ఉంది. అదీ అఖిలేశ్ యాదవ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏర్పాటు చేసిందేనని' ఒక యువతి మెల్లిగా సణిగింది. మరి మీ ఓటు ఎవరికి వేస్తారని యథాలాపంగా ప్రశ్నించాను. 'అఖిలేశ్‌కు రాష్ట్రాభివృద్ధి విషయమై ఒక దార్శనికత ఉంది. అయితే యోగీ ప్రభుత్వానికి మరొక అవకాశం ఇచ్చేందుకు నేను సుముఖంగా ఉన్నాను. ఆయన పాలనలో కనీసం మహిళా భద్రత బాగా మెరుగుపడింది. సాయంత్రం 7 గంటల తరువాత నగరంలో ఎక్కడికైనా నిర్భయంగా వెళ్లగలుగుతున్నాను' అని ఆ యువతి సమాధానమిచ్చింది. దేశంలో జనసంఖ్యలోను, రాజకీయ ప్రభావశీలతలోనూ ప్రథమ స్థానంలో ఉన్న ఉత్తరప్రదేశ్ ఒక వైరుధ్యాల పుట్ట. మధ్య యూపీలోని అవధ్ ప్రాంతంలో విస్తృతంగా పర్యటిస్తున్నప్పుడు ఆ వైరుధ్యాలు నన్ను బాగా కలవరపెట్టాయి. 1990 దశకపు సంక్షుభిత పరిస్థితులకు ప్రస్తుత వాతావరణం భిన్నమైనది. ఆనాడు మండల్, కమండల్ రాజకీయాలు ఘర్షించుకున్నాయి. కుల 'సమరాలు' ఒక ఉన్మాదపూరిత అభినివేశంతో జరిగిన రోజులవి. ఇప్పుడూ, కొవిడ్ మహమ్మారి కల్పించిన గడ్డు రోజులను అధిగమించినప్పటికీ ఆ కష్టకాలం బాధాకర అనుభవాలు అనేకానేక మంది మనసులను మెలిపెడుతూనే ఉన్నాయి. అయితే వాటి తాలూకు ఆందోళన ఇంకా ఆగ్రహంగా పరిణమించలేదు. ఇప్పటికైతే అటువంటి పరిస్థితి లేదని కచ్చితంగా చెప్పవచ్చు. పశ్చిమ యూపీ (కొత్త సాగుచట్టాలపై రైతుల ఆందోళన గుర్తుంది కదా)లో మినహా రాష్ట్రంలో ఎల్లెడలా ఒక సంయమన వాతావరణం కనిపిస్తోంది. యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వ పాలనపై చాలామందికి భ్రమలు తొలగిపోయాయి. ఇదేమిటని అనేక మంది నిరుత్సాహపడుతున్నారు. అయినా అత్యధికుల రాజకీయ ప్రాధాన్యాలు విస్పష్టంగా ఉన్నాయి. మరింత స్పష్టంగా చెప్పాలంటే ఆయన ప్రభుత్వమే మళ్లీ అధికారానికి రావాలని చాలా మంది కోరుకుంటున్నారు. ఈ వైరుధ్యాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? రాజకీయ ప్రత్యామ్నాయాలు కొరవడడమే ఆ వ్యతిక్రమానికి మొదటి కారణం. పదిహేనేళ్ల క్రితం గణనీయమైన మెజారిటీతో అధికారంలోకి వచ్చిన మాయావతి నేతృత్వంలోని బీఎస్పీ ఇప్పుడు విచ్ఛిన్నమైపోతోంది. కేవలం జాతవ్ ఓటర్లు మాత్రమే మాయావతికి ఇప్పుడు మద్దతునిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తాను కూరుకుపోయిన రొంపి నుంచి బయటపడేందుకు ప్రియాంక గాంధీ వాద్రా నేతృత్వంలో శతవిధాల ప్రయత్నిస్తోంది. అయితే దశాబ్దాల సంస్థాగత సోమరితనం, కొద్ది నెలల ప్రయత్నాలతో వదిలిపోతుందా? ఇక మిగిలింది అఖిలేశ్ యాదవ్. బీజేపీ మహాశక్తికి దీటుగా ఎదురొడ్డి నిలిచిన చివరి నాయకుడు. కులాల ప్రాతిపదికన ఉనికిలోకి వచ్చిన వివిధ చిన్న చిన్న రాజకీయ పార్టీలతో పొత్తు కుదుర్చుకోవడం ద్వారా సమాజ్‌వాదీ పార్టీకి కొత్త వైభవాన్ని సమకూర్చేందుకు అఖిలేశ్ ప్రయత్నిస్తున్నారు. తద్వారా సంప్రదాయక ముస్లిం-యాదవ్ సామాజిక కూటమికి ఉన్న పరిమితులను ఆయన గుర్తించారని చెప్పవచ్చు. విశాల ప్రజానీకం మద్దతుతో మాత్రమే అధికారాన్ని కైవసం చేసుకోగలుగుతామనే సత్యాన్ని ఆయన ఎట్టకేలకు గ్రహించారు. గత ఏడేళ్లుగా యూపీలో సామాజిక పునర్నిర్మాణానికి బీజేపీ తన రాజకీయ చతురతతో చేసిన కృషి ఆ వైరుధ్యానికి రెండో కారణం. యాదవేతర ఓబీసీలకు ప్రాధాన్యమివ్వడం ద్వారా రాష్ట్రంలో ఒక కొత్త అధికార వ్యవస్థను సృష్టించడంలో బీజేపీ సఫలమయింది. ఇప్పుడు ఈ కొత్త సామాజిక శక్తులే బీజేపీకి దన్నుగా ఉన్నాయి. నాయకత్వం విషయంలో సంప్రదాయ అగ్ర కులాల కులీన శ్రేణులకు, నూతన సామాజిక శక్తులకు మధ్య తీవ్ర పోటీ ఉన్నప్పటికీ బీజేపీ సామాజిక ప్రాతిపదికలు దాని ప్రత్యర్థులకు ఉన్నవాటి కంటే చాలా విశాలమైనవని స్పష్టంగా చెప్పవచ్చు. మూడో కారణం మోదీయోగీ ప్రభుత్వాలు అమలుపరిచిన సంక్షేమ కార్యక్రమాలు. వీటి ఫలితంగా అవి నిస్సందేహంగా పేదల అనుకూల ప్రభుత్వాలు అనే ప్రతిష్ఠను సముపార్జించుకున్నాయి. ధరల వ్యతిరేకత, పార్టీ ఎమ్మెల్యేలపై నియోజకవర్గాల స్థాయిలో ఎదురవుతున్న వ్యతిరేకతను ఆ సంక్షేమ కార్యక్రమాల ఆసరాతో అధిగమించేందుకు బీజేపీకి ఎంతైనా ఆస్కారముంది. ఉదాహరణకు 2019 ఫిబ్రవరిలో మోదీ ప్రభుత్వం ప్రారంభించిన పిఎమ్‌కిసాన్ పథకాన్నే తీసుకోండి. ప్రతి రైతుకు ఏడాదికి రూ. 6000 చొప్పున సమకూర్చే ఈ సంక్షేమ పథకం లబ్ధిదారులు యూపీలో రెండున్నర కోట్ల మందికి పైగా ఉన్నారు. ఇంకా నగదు బదిలీ, ఉచిత రేషన్ ఇత్యాది సంక్షేమ పథకాలు బీజేపీని సామాన్య ప్రజలకు మరింతగా సన్నిహితం చేశాయి. నాలుగో కారణం మీడియా కథనాలు. కొవిడ్ రెండో ఉధృతి కాలంలో 'శవ వాహిని గంగ'కు సంబంధించిన వార్తలకు ప్రాధాన్యం లభించకుండా చేయడంలో యోగి ప్రభుత్వం సఫలమయింది. అలాగే ప్రభుత్వ నిర్మాణ శాఖ కాంట్రాక్టుల విషయంలో చోటుచేసుకున్న అవినీతి వ్యవహారాలు అంతగా బయటకు పొక్కకుండా చేయగలిగింది. లఖీమ్‌పూర్ ఖేరీలో రైతులపైకి వాహనాన్ని నడిపి పలువురి మృతికి కారణమయిన కేంద్రమంత్రి కుమారుడిని అరెస్ట్ చేసేందుకు యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం వెనుకాడలేదు. తద్వారా నేరానికి పాల్పడినవారు సొంత పార్టీ వారయినప్పటికీ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామనే సందేశాన్ని యోగి సర్కార్ ప్రజలకు పంపింది. అయితే నిర్భయంగా వార్తలు రాసిన పాత్రికేయులపై కఠిన చర్యలకు పాల్పడటం ద్వారా యూపీ ప్రభుత్వం మీడియాలో ఒక భయపూరిత వాతావరణాన్ని నెలకొల్పిందనేది ఎవరూ విస్మరించకూడని వాస్తవం. ప్రజల మద్దతును సాధించుకోవడంలో హిందూత్వ భావజాలం బీజేపీకి ఒక గట్టి ఆలంబనగా ఉంది. మతపరమైన భావోద్వేగాలతో చాలా మంది బీజేపీ వైపు ఆకర్షితులయ్యారు. అయితే నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిత్వ కాలంలో గుజరాత్‌లో జరిగినట్టుగానే ఇప్పుడు యూపీలోనూ ఆ భావజాలం మత విద్వేషాలకు, మతతత్వ అల్లర్లకు కారణమవుతోంది. యోగి ఆదిత్యనాథ్ వివాదాస్పద '80:20' వ్యాఖ్య కేవలం ఉద్రేకపూరిత పరిస్థితులను సృష్టించడానికి మాత్రమే ఉద్దేశించింది కాదు. 'హిందువుల ప్రయోజనాల పరిరక్షకుడు'గా తనకు ఉన్న పేరు ప్రతిష్ఠలను మరింతగా పటిష్ఠం చేసుకునేందుకే ఆయన ఆ వ్యాఖ్య చేశారన్నది స్పష్టం. నిస్సిగ్గుగా ఒక మతం వారిని తెగనాడుతూ మరొక మతం వారిని ప్రస్తుతించడం ఆదిత్యనాథ్ నిత్య వ్యాపకాలలో ఒకటి. గత ప్రభుత్వ హయాంలో ముస్లింలను 'బుజ్జగించేందుకు' జరిగిన ప్రయత్నాలకు ప్రతిస్పందనగానే యోగి ఆదిత్యనాథ్ గత ఐదేళ్లుగా తరచు హిందూ మత ఆధిక్యత గురించి వక్కాణిస్తున్నారని ఆయన మద్దతుదారులు వాదిస్తున్నారు. అయితే రాజ్యాంగం నిర్దేశించిన వివక్షారహిత రాజకీయ సంప్రదాయాలకు కట్టుబడిన వారు ఈ వాదనతో ఎంతమాత్రం ఏకీభవించడం లేదు. శాంతిభద్రతల పరిరక్షణలో కఠినంగా వ్యవహరించాలన్న ఆదిత్యనాథ్ ఆదేశాన్ని కూడా ముస్లిం వ్యతిరేకత కోణం నుంచే చాలా మంది చూస్తున్నారు. 'ముస్లిం' గ్యాంగ్‌స్టర్‌లను లక్ష్యంగా చేసుకునేందుకు శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో యోగి కఠిన వైఖరి చూపుతున్నారని చాలామంది భావిస్తున్నారు. నరేంద్ర మోదీ, యోగి ఆదిత్యనాథ్‌లు అత్యధిక ఓటర్ల మనస్సుల్లో సుప్రతిష్ఠితమై ఉన్నారు. వారు మాత్రమే తమ ప్రయోజనాలను కాపాడగలరని ప్రగాఢంగా విశ్వసిస్తున్న ఓటర్లు గణనీయమైన సంఖ్యలో ఉన్నారు. ముఖ్యంగా మహిళా ఓటర్లు కులాలకు అతీతంగా ఆ ఇరువురికి సంపూర్ణ మద్దతునిస్తున్నారు. మోదీ, యోగీల పట్ల ఈ ఆరాధనాభావాన్ని విడనాడేందుకు యూపీ ఓటర్లలో అత్యధికులు సుముఖంగా లేరన్నది ఒక వాస్తవం. అయితే ఈ భక్తి శ్రద్ధలు పూర్తిగా కొనసాగుతాయా అనేది నిశ్చితంగా చెప్పలేము కానీ ప్రస్తుతానికి మటుకు ఉత్తరప్రదేశ్ ఓటర్లు బీజేపీ పాలన పట్ల అనేక అభ్యంతరాలతోనే అయినప్పటికీ సంతృప్తిగా ఉన్నారు.

# తల వస్త్రం - రాజకీయ అస్త్రం

ఉత్తర భారతంలోని ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసం భారతీయ జనతాపార్టీ కర్ణాటకలో హిజాబ్ చిచ్చు రాజేసిందని గమనించాలి. దక్షిణాదిలో తమ ఏలుబడిలో ఉన్న ఏకైక రాష్ట్రం కర్ణాటకలో పొగబెడితే అది ఎలాగూ దేశమంతా విస్తరించి తమకు మేలు జరుగుతుందని బిజెపి పథకం. ఒక దెబ్బకు రెండు పిట్టలన్నట్లు, బిజెపి దీనిద్వారా రెండు ప్రయోజనాలు సాధించదలచింది. రెండు వర్గాల మధ్య చిచ్చుపెట్టి ఎన్నికల్లో లబ్ధి పొందడం ఒకటైతే, బడుగు బలహీనవర్గాల పిల్లలను చదువుకు దూరం చేయడం రెండవది. అభం శుభం తెలియని విద్యార్థులు, యువకులకు అప్పటికప్పుడు కాషాయ కండువాలు మెడలో వేసి పిల్లల భవిష్యత్తును, ఈ దేశ సమగ్రతను ఏం చేయాలనుకుంటున్నారో అర్థం కావడంలేదు. నిజానికి ఇప్పుడు అందరూ భావిస్తున్నట్లు హిజాబ్ సంప్రదాయం కేవలం, ముస్లింలతోనే ముడిపడి లేదు. అంతకంటే శతాబ్దాల ముందు నుంచే వేరువేరు రూపాల్లో ఈ సంప్రదాయం కొనసాగుతోంది. గ్రీకు, బైజాంటియన్, అస్సీరియన్ తదితర నాగరికతల్లో కూడా ఇది రకరకాల రూపాల్లో మనకు కనిపిస్తుంది. ముఖం వరకు, పొట్ట వరకు, లేక కేవలం తల వరకు మాత్రమే ముసుగులు ధరించడం... ఇలా రకరకాల రూపాల్లో ఈ సంప్రదాయం కొనసాగింది. మన దేశంలో కూడా మొన్న మొన్నటివరకు కులీన కుటుంబాల్లో, ముఖ్యంగా జమీందారీ కుటుంబాల్లో కొనసాగిన పరదా పద్ధతి ఒకరకంగా ఇందులో భాగమే.. ఇప్పటికీ చాలాచోట్ల ముఖ్యంగా ఉత్తరాది రాష్ట్రాల్లో ఏదో ఒక రూపంలో ఈ సంప్రదాయం కొనసాగుతునే ఉంది. భర్తకు, ఇంట్లోని కొంతమంది పురుషులకు తప్ప, బయటి పురుషులకు ముఖం, వెంట్రుకలు, ఇతర భాగాలు కనిపించకూడదనేదే ప్రధాన ఉద్దేశం. అయితే ఇది ఒక సమూహానికి చిహ్నంగానూ స్థిరపడిపోయింది. పరదా వేసుకున్న మహిళలపై వేధింపులు ఉండవనే ఉద్దేశ్యంతో కూడా చాలామంది దీన్ని పాటిస్తారు. ఖురాన్ గ్రంథంలో పరదా ప్రస్తావన మనకు కనిపిస్తుంది. నూర్ సూరా, అహెజాబ్ సూరాల్లో పరదా ప్రస్తావన స్పష్టంగా ఉంది. గోప్యంగా ఉంచదగిన శరీర భాగాలను గోప్యంగానే ఉంచాలని, దానికోసం తల, మెడ, వక్షభాగం వస్త్రంతో కప్పుకోవాలని ధర్మం చెబుతోంది. చెడు చూపుల నుంచి, వేధింపుల నుంచి రక్షణకు, గౌరవభావంతో చూడడానికి ఇదొక ఉత్తమ విధానమన్నది ఖురాన్. దేశంలో హిజాబ్ ఒక్కటే సమస్య కాదు. అందరికీ నాణ్యమైన విద్య, వైద్యం కావాలి.. ఉపాధి కావాలి.. ఉద్యోగాలు కావాలి.. జీవికకు భద్రత కావాలి.. ప్రాణాలకు రక్షణ కావాలి. 'బేటీ పఢావో.. బేటీ బచావో' అని, 'సబ్ కా సాత్... సబ్ కా వికాస్... సబ్ కా విశ్వాస్' అని బొంకిన వాగ్దానాల నుంచి ప్రజల దృష్టి మరల్చి, ప్రభుత్వ పాఠశాలల్లో అంతంత మాత్రమైనా చదువుకుంటున్న బడుగు బలహీనవర్గాల పిల్లలను విద్యకు దూరం చేసి, ఐదు రాష్ట్రాల్లో జరిగే ఎన్నికల్లో లబ్ధి పొందాలని, అధికార పీఠాన్ని సుస్థిరం చేసుకోవాలని పాలకపక్షం ఇంతటి దుర్మార్గానికి తెరలేపింది. తలపై వస్త్రాన్నే రాజకీయ అస్త్రంగా మార్చుకున్న వారిని ఏమనాలో అర్థం కావడం లేదు.

## తెలంగాణ రాష్ట్రం లో పల్లెల దశ మారింది

### పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే, జెడ్పీ చైర్ పర్సన్



జగిత్యాల, ఫిబ్రవరి 25 ( ప్రజాపాలన ప్రతినిధి): రూరల్ మండల హబ్సిపూర్, సోమన్ పల్లి, సంఘం పల్లి, తక్కలపల్లీ గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలలో జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావా వసంత పాల్గొన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో 8 మందికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 4 లక్షల విలువగల చెక్కులను లబ్దిదారుల ఇంటికి వెళ్ళి స్వయంగా అందజేసీ, తక్కల పల్లి గ్రామంలో కల్యాణ లక్ష్మి చెక్కును అందజేశారు. సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్ స్వయంగా ఇంటికి వచ్చి లబ్దిదారులకు అందజేయగ ప్రజలు హర్షం వ్యక్తం చేసి, ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో పల్లెల దశ మారిందని, నేడు ప్రతి గ్రామ పంచాయతీ కి ప్రతినెలా నిధులను అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే నని ఈ సందర్భంగా అన్నారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ





కోరుట్ల, ఫిబ్రవరి 25 ( ప్రజాపాలన ప్రతినిధి): కోరుట్ల మండలంలోని అయిలపూర్ గ్రామంలో మారంపెల్లి చిన్న లక్ష్మీ, బింగిసారం కల్పన, బింగిసారం సత్తెమ్మ లబ్ధిదారులకు నేరుగా వారి గ్రామంలోని వారి వారి ఇండ్ల వద్దకు వెళ్లి నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందజేశారు. అనంతరం మన ఊరు మన బడి కార్యక్రమంలో ఎంపిక కాబడిన పాఠశాల ను సందర్శించి మౌలిక సదుపాయాల కోసం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చీటి వెంకట్రావు, మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్,సర్పంచులు ఎంపీటీసీలు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



కోరుట్ల, ఫిబ్రవరి 25 ( ప్రజాపాలన ప్రతినిధి): కోరుట్ల మండలం లోని వేంకటపూర్ బీసీ కాలనీ లో 10 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ ఎంపీపీ తోట నారాయణ మరియు సర్పంచ్ తోట శారదలింగరెడ్డి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు నుతిపెల్లి గంగరాజు, బల్సు రాజేందర్, ద్యాగ గంగాధర్,ఎనుగందుల రుక్మిణీ గారు,కో ఆప్షన్ సభ్యులు సిరిపురం గంగారాం, ఆడేపు పురుషోత్తం మరియు కాలనీ మహిళలు,కార్యదర్శి నరేష్ పాల్గొన్నారు.

## పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నా



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి తేదీ 25 ప్రజా పాలన ప్రతినిధి :కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్, ప్రకవ్యతిరేక,కార్పొరేట్ వలకి అనుకూలంగా పెట్టిన బడ్జెట్ ను వ్యతిరేకిస్తు పెద్ద అంబర్ పెట్ మున్సిపాలిటీ, కార్యాలయం ముందు ధర్నా చేసి కమిష్ నర్ కి మెమొరాండం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమానికి స్నేహితులు సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కె భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు ,కేంద్రంలో అధకారంలోకి వచ్చిన బీజేపీ కార్పొరేట్ కంపెనీలకు, అనుకూలమైన బడ్జెట్ ప్రవేశపెట్టి, కార్మికులకు ఉపాధి హామీ పని విద్య వైద్యానికి ప్రజావ్యతిరేక బడ్జెట్నుకు నిరసనగా ధర్నా చేసి కమిషనర్ మెమోరాండం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో లో కార్మికులు పాలబడ్జెట్నుకార్మికులు పాల్గొన్నారు.

# పార్స్ తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్ గా డాక్టర్ బిక్షపతి మాచర్ల



ఫిబ్రవరి25 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికారం సమితి(పార్స్) డాక్టర్ భిక్షపతి మాచెర్ల తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్గా నియమితులయ్యారు. ఈ మేరకు పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివభాగ్యరావు బహుజన డాక్టర్ భిక్షపతి మాచెర్ల తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్గా డాక్టర్ భిక్షపతి మాచెర్ల , రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్, అసెంబ్లీ, జిల్లా, మండలాల్లో నాయకత్వాన్ని తయారు చేయాలని తద్వారా బహుజన రాజ్యాధికార ఆవశ్యకతను గుర్తించే విధంగా కృషి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్స్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ కోలా జనార్ధన్ డాక్టర్ భిక్షపతి మాచెర్ల కు అభినందనలు తెలియజేశారు. డాక్టర్ భిక్షపతి మాచెర్ల నియామ కంపట్ల పలువురు బహుజనులు హర్షం వ్యక్తం చేశారు

## ఎస్బిఐ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ శిక్షణ

### లీడ్ బ్యాంకు మేనేజర్ రాంబాబు



వికారాబాద్ బ్యూరో 25 ఫిబ్రవరి ప్రజాపాలన : ఎస్బిఐ రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ , చిల్కూర్ లో ఉచిత శిక్షణ ఇవ్వబడునునని మహిళలకు టైలరింగ్ , మగ్గం వర్క్ , గాజుల తయారి బ్యూటీ పార్లర్ నేర్పించుటలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు లీడ్ బ్యాంకు మేనేజర్ రాంబాబు శుక్రవార ఒక ప్రకటనలో తెలిపారు. భారతీయ స్టేట్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ చిల్కూర్ నందు వచ్చే నెలలో (మార్చి) 3వ తేదీన గ్రామీణ ప్రాంత మహిళలకు మాత్రమే శిక్షణ ఇవ్వబడునని తెలిపారు. ఆసక్తి గల మహిళలు ఈరోజు నుండి సంస్థ కార్యాలయంలో లేదా క్రింద ఇవ్వబడిన ఫోన్ నెంబర్ల ద్వారా మీ పేరు నమోదు చేసుకోగలరని, అభ్యర్థులు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కు చెందిన వారై ఉండాలన్నారు. వయోపరమితి: 18 సంవత్సరాల నుండి 45సంవత్సరాల లోపు ఉండాలి. శిక్షణా కాలా పరిమితి 30 రోజులు, అభ్యర్థులు సమర్పించవలసిన ధృవ పత్రములు ఎస్ఎస్ సి మెమో, రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు – 4, బ్యాంక్ పాస్ బుక్ అన్ని జిరాక్స్ కాపిలు సమర్పించవలేనని తెలిపారు. ఉచిత శిక్షణతో పాటు శిక్షణ కాలంలో ఉచిత హాస్టల్ వసతి, ఉచిత భోజన సౌకర్యం మరియు ఉచితముగా యూనిఫాం, టూల్ కిట్స్ ఇవ్వడం జరగుతుందని సంస్థ సంచాలకులు ఎన్. శ్రీధర్ రెడ్డి తెలియజేశారు. వివరములకు:8639079122, 9000469130, 9110337182, 9000778300 (ఉ.10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు) పై ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు సంస్థ చిరునామా బీ %ాదీ×=ాజు×% చిల్కూర్, మొయినాబాద్, రంగారెడ్డి జిల్లా.

## ఎమ్మెల్యే దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన కొడిమ్యాల మండల తెరాస నాయకులు



కొడిమ్యాల, ఫిబ్రవరి 25 (ప్రజాపాలన ప్రతినిధి): చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ దీవెన గార్ల 28వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా కొడిమ్యాల మండల ప్రజా ప్రతినిధులు తెరాస నాయకులు బూరుగుపల్లి లో ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దంపతులను కలిసి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేయించి శాలువాలతో సన్మానించి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కొడిమ్యాల ఎంపీపీ మేనేని స్వర్ణలత రాజనర్సింగరావు, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు, సింగిల్విండో చైర్మన్ లు మేనేని రాజనర్సింగరావు, పోలు రాజేందర్,బండ రవీందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ పర్లపల్లి ప్రసాద్, తెరాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, కొండగట్టు దేవస్థాన డైరెక్టర్ లింగా గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, తెరాస నాయకులు కోరండ్ల నరేందర్ రెడ్డి, గాడిచర్ల శ్రీకాంత్ రెడ్డి, సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, మొగిలి పాలెం రమేష్,నేరెళ్ళ మహేష్, కొత్తూరి స్వామి, గుండు రాజ్ కుమార్, గుడికందుల వినోద్, అనుమాండ్ల అజయ్ రెడ్డి, పరదేశి,చెల్ల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# స్పీడ్ గన్ లు ఉపయోగించి వాహనాల వేగానికి కళ్ళెం వేయాలి

### జిల్లా ఎస్పి ఎన్. కోటి రెడ్డి ఐపిఎస్




వికారాబాద్ బ్యూరో 25 ఫిబ్రవరి ప్రజాపాలన : స్పీడ్ గన్ లు ఉపయోగించి వాహనాల వేగానికి కళ్ళెం వేయాలని జిల్లా ఎస్పి ఎన్. కోటి రెడ్డి ఐపిఎన్ సూచించారు. శుక్రవార జిల్లా ఎస్.పి ఎన్. కోటి రెడ్డి ఐపిఎస్ చెంగోముల్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మాత్తుగా తనిఖీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో ఎస్.పి మొదట పోలీస్ స్టేషన్ పరిసరాలను మరియు పోలీస్ స్టేషన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి తగు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. సిసిటివిల యొక్క ఏర్పాటు పనులు ఎంత వరకు వచ్చాయి అని, పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ఆక్సిడెంట్ నివారణ చర్యలు మరియు ముందు జాగ్రత చర్యలు ఏ విధంగా తీసుకుంటున్నారు అడిగి తెల్సుకొని విసేబుల్ పోలిసింగ్ చేస్తూ, స్పీడ్ గన్ లు ఉపయోగించి వాహనాల వేగానికి కళ్ళెం వేయాలని, ఆక్సిడెంట్ లు అయితే క్షతగాత్రులను "గోల్డెన్ అవర్" లో హాస్పిటల్ కు తరలించాలని ప్రమాదాలు ఏ సమయం లో జరుగుతాయో తెలియదు కాబట్టి అందుకుగాను సిబ్బందిని, వాహనాలను ఎల్లపుడూ సిద్దంగా ఉంచుకోవాలని సూచనలు ఇవ్వడం జరిగింది. పోలీస్ స్టేషన్ ఆవరణలో పచ్చదనం ఏర్పాటు చేసుకోవాలని, ఎప్పటికప్పుడు పోలీస్ స్టేషన్ ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మనం పని చేసే పరిసరాలు పచ్చదనంగా పరిశుభ్రంగా ఉంటే విధులను మరింత ఉత్తేజం, ఉత్సాహం తో పని చేయవచ్చు అని, పోలీస్ స్టేషన్ ఆవరణలు ఆహ్లాదకరంగా ఉంటే పని ఒత్తిడి తగ్గుతుంది అని ఫిర్యాదు దారులకు కూడా మానసిక ప్రశాంతత లబిస్తుంది అని, పోలీస్ స్టేషన్ పరిధి లోని గ్రామాలలో ప్రజలలో సిసిటివి లపైనా అవగాహన కల్పించాలని తెలిపినారు. ఇట్టి కార్యక్రమం లో పరిగి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ వెంకటరామయ్య గారు పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 25 ఫిబ్రవరి ప్రజాపాలన : ఈనెల 27 న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ నిఖిల అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ పల్స్ పోలియోపై ప్రత్యేకంగా మాట్లాడుతూ, జిల్లాలో 0 – 5 సంవత్సరాలు గల 93,232 మంది చిన్నారులకు 670 బూత్ లు ఏర్పాటు చేసి పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. మొత్తం 25 టీమ్ లతో ఉదయం 7:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలియజేసినారు. ఆదివారం పోలియో చుక్కలు వేసుకోని వారికోసం తిరిగి ఈనెల 28 న మరియు మార్చి, 1 న ఏయన్ఎమ్ లు ఆశా వర్కర్లు ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. జిల్లాకు ఇతర ప్రాంతాల నుండి వలస వచ్చిన వారి ద్వారా హై – రిస్క్ ఉన్నట్లు గుర్తించామని, జిల్లాలో మొత్తం 73 ప్రాంతాలలో దాదాపు 771 పిల్లలను గుర్తించి ప్రత్యేక దృష్టి సారించి వారికి పోలియో చుక్కలు వేస్తున్నట్లు కలెక్టర్ తెలియజేసినారు. ప్రతి ఒక్కరు ఆదివారం రోజున తమ పిల్లలకు పోలియో డ్రాప్స్ తప్పకుండ వేయించి పోలియో రహిత జిల్లాగా చేయాలన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన జడ్పీ చైర్ పర్సన్ వసంత,ఎమ్మెల్యే సంజయ్ కుమార్





జగిత్యాల, ఫిబ్రవరి 25 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో 5 అదనపు తరగతి గదులను జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేశ్ ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎంపీపీ పాలేపు రాజేంద్రప్రసాద్ మున్సిపల్ చైర్మన్ భోగ శ్రావణి వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ స్థానిక కౌన్సిలర్ చుక్క నవీన్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ శ్రీలత గట్టు సతీష్ ఆనంద్ రావు కౌన్సిలర్లు కళాశాల యాజమాన్యం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్, జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత





జగిత్యాల, ఫిబ్రవరి 25 ( ప్రజాపాలన ప్రతినిధి): రురల్ మండలం సంగం పెల్లి గ్రామంలో రూ. 10,00,000/– లతో సీసీ రోడ్ నిర్మాణానికి భూమిపూజ చేసి, విలేజ్ కమిటీ హాల్ ను ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేశ్ ప్రారంభించినారు. అనంతరం సీఎం సహాయ నిధి ద్వారా మంజూరు అయిన రూ. 16,000/– చెక్కును లబ్ధిదారుడు కి ఎమ్మెల్యే, జడ్పీ చైర్ పర్సన్ అందజేసినారు.

## వైఎస్ఆర్ టిపి మండల మహిళా కమిటీల ఎంపిక

### వైఎస్ఆర్ టిపి జిల్లా మహిళా కన్వీనర్ పి.సుధారాణి



వికారాబాద్ బ్యూరో 25 ఫిబ్రవరి ప్రజాపాలన : వైఎస్ఆర్ టిపి మండల మహిళా కమిటీల ఎంపిక చేపట్టాలని వైఎస్ఆర్ టిపి జిల్లా మహిళా కన్వీనర్ పి.సుధారాణి సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వైఎస్ఆర్ టిపి కార్యాలయంలో మహిళా కమిటీల నియామకం చేపట్టుటకు కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా పరిధిలోని ప్రతి మండలంలో వైఎస్ఆర్ టిపి మహిళా కమిటీలను ఎంపిక చేయాలని సూచించారు. పార్టీ ప్రతిష్ట కొరకు అహర్నిశలు కృషి చేయాలని హితవు పలికారు. ప్రతి మండలంలో మహిళా కార్యకర్తలను చైతన్యం చేయాలని కోరారు. పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఉప్పల్లో భూ కబ్జా రాబందులు

**ఖాళీ స్థలాలపై కన్నేస్తూ దర్జాగా కబ్జాలు**
**ప్రజాప్రతినిధుల అండతో భూ దందాలు**

మేడిపల్లి, ఫిబ్రవరి 25 (ప్రజాపాలన ప్రతినిధి): ఉప్పల్ సర్కిల్లో భూ కబ్జాదారులు రెచ్చిపోతున్నారు. కాలనీల్లో ఖాళీ స్థలాలను లక్ష్యంగా చేసుకొని దందా చేస్తున్నారు. ప్రజా ప్రతినిధుల అండదండలతో మరింతగా రెచ్చిపోతూ పెద్ద మాఫియాగా ఏర్పడ్డారు. ఇందుకు చక్కటి ఒక ఉదాహరణ ఇది.

బ్రతికి ఉండగానే చంపేశారు

కొత్తపేటలోని ఆర్కేపురంకు చెందిన పచ్చిపులుసు వరలక్ష్మి కుమారి(71), భర్త మల్లికార్జున రావు. రామంతాపూర్ లోని శ్రీరమణపురం కో ఆపరేటివ్ సొసైటీ నుంచి 1983లో 267 గజాల ఇంటి స్థలం కొన్నారు. దాని చుట్టూ గోడను నిర్మించడంతో పాటు గేట్ కూడా పెట్టారు. 2011లో వరలక్ష్మి భర్త మల్లికార్జున రావు మృతి చెందారు. అప్పటి నుండి ఆమె సోదరుడు మురళీ మల్లేశ్వర రావు ప్లాట్ ను చూసుకుంటున్నారు. కూతురునంటూ రెండు కోట్ల స్థలానికి ఎసరు. గత ఏడాది డిసెంబరు 6న ప్లాట్ వద్దకు మురళీ మల్లేశ్వర రావు వెళ్లగా స్థానికంగా ఉండే ఎనశమ్మ ప్లాట్ తో నీకేమి సంబంధం అంటూ తిట్టి పంపించారు. అనుమానంతో ఉప్పల్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లి తెలుసుకుంటే ఆసక్తి కర విషయాలు తెలిశాయి. వరలక్ష్మి ఆగస్టు 5, 2014 లోనె చనిపోయారని, ఆమె ఏకైక కుమార్తె పసల జ్యోతి అని తెలిపారు. వరలక్ష్మి ఆస్తులన్నీ కూడా జ్యోతికే చెందుతాయనే విషయం తెలిసింది. దీంతోనే జ్యోతి ఆ ప్లాట్ ను తన కూతురు పసల వెన్నెలకు డిసెంబరు 3, 2021న డిప్ట్ డీడ్ చేసింది. మళ్లీ అదే నెల 9న వెన్నెల గొల్లపూడి మరియమ్మకు సేల్ డీడ్ చేసింది. అంతటితో ఆగక ఇదే నెల 18న మరియమ్మ జ్యోతికి సేల్ డీడ్ చేసింది. ఇవ్వన్ని తెలియడంతో వరలక్ష్మి కోర్టుకు వెళ్లి ఇన్ జంక్షన్ ఆర్డర్ తెచ్చారు. అయినప్పటికీ లోకల్ మాఫియా వాళ్ళను ప్లాట్ దగ్గరకు రానివ్వడం లేదు. ఉన్నతాధికారులు చెప్పిన విచారణ లేదు.. అరెస్టు చేయడం లేదు. లోకల్ మాఫియా నుంచి ప్లాట్ ను కాపాడుకునేందుకు ఉప్పల్ పోలీస్ స్టేషనులో పిర్యాదు చేశారు. అయినప్పటికీ కేసు నమోదు చేయలేదు. దీంతో బాధితురాలు పోలీస్ ఉన్నతాధికారులను కలిసి గోడు వెళ్లపోసుకున్నారు. దీంతో వెంటనే కేసు నమోదు చేయాలని ఉప్పల్ పోలీసులను ఆదేశించడంతో ఈనెల 9న కేసు నమోదు చేశారు. ఎనశమ్మ, పసల జ్యోతి, శ్రవణ్, మల్లికార్జున్, రాయన్న, మరో కొందరిపై కేసు నమోదు అయినప్పటికీ పోలీసులు మాత్రం నేటికీ ఏ ఒకరిని కనీసం విచారించలేదు. ఏ ఒకరిని అరెస్టు చేయలేదు. దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు. ప్రజాప్రతినిధుల మద్దతు ఈ లోకల్ మాఫియాకు ఎంత ఉందనేది.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరథన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 966603538 |


# సంక్షేమ పథకాలకు పురిటిగడ్డ తెలంగాణ

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 25 ఫిబ్రవరి ప్రజాపాలన : సంక్షేమ పథకాలకు పురిటిగడ్డ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కొనియాడారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలో వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ లిమా ఇంటికి రండిలి కార్యక్రమంలో భాగంగా పట్టణంలో వివిధ వార్డులలో ఉదయం 07:00 నుండి 10:30 వరకు లిస్వయంగా లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లబ్దిదారులకు మంజూరైన రూ.19,02,204 విలువ గల 19 లికల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌లి చెక్కులను పంపిణీ చేశామని పేర్కొన్నారు. స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి లికేసీఆర్‌లి సంక్షేమ రంగానికి మొదటి ప్రాధాన్యతను ఇస్తున్నారని గుర్తుచేశారు. గతంలో మాదిరిగా అరకొర నిధులు కాకుండా సంక్షేమ పథకాలకు అధిక మొత్తంలో నగదు కేటాయిస్తున్న ఏకైక ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వమని స్పష్టం చేశారు. సంక్షేమం అంటేనే తెలంగాణ రాష్ట్రంగా రూపుదిద్దారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆడబిడ్డల సంక్షేమానికి అన్ని విధాలుగా అండగా ఉంటున్నదని వివరించారు. ఆడపిల్లల చదువుకు ప్రాధాన్యతను కల్పిస్తున్నారని చెప్పారు. లికళ్యాణలక్ష్మీ షాదీముబారక్‌లి పథకాలతో ఆడబిడ్డ పెళ్ళికి లిఒక లక్ష నూట పదహారు రూపాయలులి ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, శివారెడ్డిపేట్ పిఏసిఎస్ చైర్మన్ మసనగారి ముత్యంరెడ్డి, ఎంఆర్ఓ షర్మిల, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 25 ఫిబ్రవరి ప్రజాపాలన : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళితబంధు పథకాన్ని లబ్ధిదారులు సక్రమంగా వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ నిఖిల సూచించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో దళితబంధు స్పెషల్ ఆఫీసర్లతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి చేపట్టాల్సిన చర్యలపై మాట్లాడుతూ, లబ్ధిదారులు ఎంచుకున్న యూనిట్లను మార్చి, 7 లోగా గ్రౌండింగ్ చేయాలని తెలిపారు. లబ్ధిదారులు ఎంచుకున్న యూనిట్ల ద్వారా ఆర్థిక అభివృద్ధి పొందే విధంగా వారికి అన్ని మండలాలలో రిసోర్స్ పర్సన్స్ ద్వారా అవగాహన కల్పించాలని, అలాగే వారికి శిక్షణతో పాటు సలహాలు అందించాలన్నారు. లబ్ధిదారులు ఎంచుకున్న యూనిట్లలో రవాణా, డైరీ, పౌల్ట్రీ, వ్యవసాయం, వాణిజ్య కార్య కలపాలలో శిక్షణ, అవగాహన కాలించాలని అన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో (358) మంది లబ్ధిదారులను శాసన సభ్యుల ద్వారా ఎంపిక చేసి లిస్ట్ అందించడం జరిగిందని, వికారాబాద్ తాండూర్ నియోజకవర్గాలలో ఎంపిక వంద శాంతం పూర్తి కాగా, మిగితా నియోజకవర్గాలలో లబ్ధిదారుల ఎంపిక మరో రెండు రోజులలో పూర్తి అవుతుందన్నారు. ఎంపికైన లబ్ధిదారుల వెరిఫికేషన్ స్థానిక తహసీల్దార్లతో వారి ఇంటింటికి వెళ్లి చేపట్టడం జరుగుతుందని తెలిపారు. యూనిట్ల ఎంపికలో ఎక్కువ మంది లబ్ధిదారులు ట్రాక్టర్లు ఎంపిక చేసుకున్నందున అట్టి సంస్థలతో ముందుగానే చర్చించి, అవసరమైన ట్రాక్టర్లు సకాలంలో అందించే విధంగా చూడాలన్నారు. సర్వీస్ సెక్టార్లలో ముఖ్యంగా లబ్ధిదారులుతో మాట్లాడి మొబైల్ షాపు, మొబైల్ మెకానిక్ షాపు, డీటీపీ, జిరాక్స్ సెంటర్లకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇట్టి పనులలో ఎలాంటి జాప్యం జరుగకుండా దళిత బంధు పథకాన్ని విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సి కార్పొరేషన్ ఇ.డి. బాబూమోజెస్, జడ్పీ సీఈఓ జానకిరెడ్డి, డిఆర్డిఓ కృష్ణన్, జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి అనీల్ కుమార్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి వినయ్ కుమార్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి హన్మంత్ రావు, యల్డియం రాంబాబు, మత్స్యశాఖ శాఖ అధికారి దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# భట్టి విక్రమార్క పాదయాత్రను విజయవంతం చేయాలి: కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మొక్కశేఖర్ గౌడ్



మధిర ఫిబ్రవరి 25 ప్రజా పాలన ప్రతినిధి :మధిర నియోజకవర్గంలో ఈ నెల 27 నుంచి జరిగే సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క పాదయాత్రను విజయవంతం చేయాలని జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ తెలిపారు శుక్రవారం నాడు మధిర పట్టణంలోకాంగ్రెస్ పార్టీ కేశవ భవనంలో శుక్రవారం నాడు జరిగిన మండల కిసాన్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క చేసే పాదయాత్రలో కిసాన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని .రైతులను కూడా పాదయాత్రలో పెద్దయెత్తున భాగస్వామ్యం చేయాలని .రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లాలని తద్వారా రైతు సమస్యల పరిష్కారానికి ఆయన ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకు వస్తాడని తామర పురుగు వల్ల నష్టపోయిన మిర్చి రైతులకు ఎకరానికి రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని ఆత్మహత్య చేసుకున్న ప్రతి రైతు కుటుంబానికి ఇరవై లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని కౌలు రైతులకు రైతుబంధు ఇవ్వాలని రైతు కూలీలకు రైతు బీమా సౌకర్యం కల్పించాలని రుణమాఫీ ఒకేసారి చేయాలని రైతులకు సబ్సిడీపై ఎరువులు ట్రాక్టర్లు ఇవ్వాలని రైతుల సమస్యలు పరిష్కారం చేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డ్రామాలాడుతున్నాయని వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పుతారని కాంగ్రెస్ ప్రభుత్వంలోని మాత్రమే సంక్షేమ కార్యక్రమాలు గడపగడపకు చేరుతాయని ప్రాజెక్టుల పేరుతో టీఆర్ఎస్ నాయకులు విపరీతంగా దోచుకుంటున్నారని జిల్లాలో కిసాన్ కాంగ్రెస్ ను గ్రామీణ ప్రాంతం నుంచి బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని టీఆర్ఎస్ నిజస్వరూపం ప్రజలకు అర్దం అయిందని మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మోసం చేస్తున్నారని కాబట్టి ఈసారి ప్రజలు కాంగ్రెస్ను తప్పకుండా గెలిపిస్తారని అన్నారుఇంకా ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మండెపూడి ఆనందరావు మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు దుంపా వెంకటేశ్వర్రెడ్డి మిర్యాల వెంకట రమణ గుప్తా మధిరమున్సిపల్ కౌన్సిలర్లు కోనాధనికుమార్ .మునుగోటి వెంకటేశ్వర్లు. మండల ఎస్సి సెల్ అధ్యక్షులు దారా బాలరాజు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిట్రా ఉద్దండు సేవాదల్ మండల అధ్యక్షుడు ఆదూరి శ్రీనివాస్ .ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు కోరం పల్లి చంటి కోట డేవిడ్ . సూర్యదేవర హనుమంతరావు ఎస్కే కరిముల్లా పోచంపల్ల శంకర్రావు . ఆదిమూలపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో దంపతుల మృతి

సంగారెడ్డి: జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. కోహీర్ మండలం కొత్తూర్(డి) దగ్గర స్కూటీని కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో దంపతులు మృత్యువాత పడ్డారు. మృతులను కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ జిల్లా ఉద్గిర్ తాలూకా కాసింపూర్‌కు చెందిన నాగయ్యస్వామి, జయశ్రీగా గుర్తించారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపిన మధిర ఎంపీపీ మెండెం లలిత



మధిర ఫిబ్రవరి 25 ప్రజా పాలన ప్రతినిధి :మధిర మండలం లోని రొంపి మల్ల గ్రామంలో శుక్రవారం నాడు ఎంపీపీలతమర్యాదపూర్వకంగా వెళ్లి కలెక్టర్ కలిసి ఎంపీపీ లత రాష్ట్ర ప్రభుత్వం దళితుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన దళిత బంధు పథకం క్రింద ఎంపికైన లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడి గ్రామంలోనే బస చేసిన జిల్లా కలెక్టర్ గౌతమ్ కి మధిర ఎంపిపి మెండెం లలిత ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మదార్ సాహెబ్ రాయపట్నం మాజీ సర్పంచ్ మెండెం వెంకన్న కళ్యాణపు రమేష్ పాల్గొన్నారు.

# వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభానికి మర్రి నిరంజన్ రెడ్డి హాజరు



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 25 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండల పరిధిలోని గున్గల్ గ్రామానికి చెందిన యువకులు మహాశివరాత్రి సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నారు, ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి గారిని ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో అమర్, సాయి, ప్రణయ్, ఉదెయ్,సాయి,అనిల్,అరుణ్,వంశీ,ప్రశాంత్, ఇతరులు పాల్గొన్నారు.

# మధిర బాలుర కళాశాల వసతి గృహాన్ని పరిశీలించిన జిల్లా అధికారులు



మధిర ఫిబ్రవరి 25 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు దళితబందు పథకానికి ఎంపికైన మధిర మండలం లోని రొంపిమళ్ళ గ్రామానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ టీవీ గౌతమ్ ఆదేశాల మేరకు షెడ్యూల్ కళాశాల బాలుర వసతి గృహం, మధిరకు ఆర్డిఓ రవీంద్రనాథ్, సీఈఓ అప్పారావు సీపీఒ శ్రీనివాసరావులు వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ కష్టపడి చదవాలని క్రమశిక్షణ అలవర్చుకోవాలి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని తెలియజేశారు. అదేవిధంగా పదవ తరగతి పూర్తయిన తర్వాత విద్యార్థుల ఏ ఏ చదువులు చదువుకోవాలో తెలియజేసే చార్ట్ ను కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి వసతి గృహంలో ప్రదర్శించి అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులతో కలిసి రాత్రి అధికారులు నిద్రించారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి సత్యనారాయణ సహాయ షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి వెంకటేశ్వరరావు మధిర %ఎబొ%'%ర్% మల్లారెడ్డి, %ూఎ% సలీం తదితరులు విద్యార్థులతో కలిసి నిదరించారు. ఈ కార్యక్రమంలో %వీ=ూ%, ఎంపీడీఓ 2వ వార్డ్ కౌన్సిలర్ సయ్యద్ ఇక్బాల్ పాల్గొన్నారు.

# ఉక్రెయిన్ లో చిక్కుకున్న జిల్లా వైద్య విద్యార్థులు



వికారాబాద్ బ్యూరో 25 ఫిబ్రవరి ప్రజాపాలన : రష్యా ఉక్రెయిన్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధంలో వికారాబాద్ జిల్లాకు చెందిన వైద్య విద్యార్థులు ఉక్రెయిన్ దేశంలో చిక్కుకున్నారు. ఉక్రెయిన్ లోని జాప్రోజియాలో వికారాబాద్ పట్టణానికి చెందిన దినేష్, తాండూరు పట్టణానికి చెందిన సృజన్ చర్నివీల్ సిటీలో వైద్య విద్యను అభ్యసించడానికి వెళ్లారు. ఆరవ సంవత్సరం వైద్య విద్యను అభ్యశిస్తున్నారు. మే లో పరీక్షలు పూర్తి చేసుకుని జూన్ లో ఇండియాకు రావల్సి ఉండగా, విద్యార్థులు యుద్ధంలో చిక్కుకున్నారు. ప్రస్తుతం యుద్ధం జరుగుతున్న ప్రదేశానికి జిల్లా వైద్య విద్యార్థులు సుమారు 250 కి.మీ. దూరంలో ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తినడానికి సామగ్రి లేక ఏటిఎం లలో డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నామని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు.

# అసమ్మతి నేతలతో బండి సమావేశం

హైదరాబాద్: బీజేపీ అసమ్మతి నేతలతో బండి సంజయ్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఇంద్రసేనారెడ్డి, గుజ్జుల రామకృష్ణారెడ్డి, సుగుణాకర్‌రావు, నాగురావు నమోజీ, రాములు, ఏ.శ్రీనివాస్, చింతా సాంబమూర్తి, పద్మజ హాజరయ్యారు. అసమ్మతి నేతలు రహస్య సమావేశాలు నిర్వహిస్తోన్నారు. అసమ్మతి నేతలకు షోకాజు నోటీసులు జారీచేసే యోచనలో నాయకత్వం ఉంది. దీంతో తాము పార్టీ లైన్‌లోనే ఉన్నామని నేతలు ప్రకటించారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## ఉన్నత పాఠశాల

మమ్మల్ని స్నేహితులు పుస్తకాల పురుగులు అని పిలిచేవారు. భీమనాతి ప్రభాకర్ మేనమామ దాసరి శ్రీరాములు సైకిల్ ట్యాక్సితోపాటు నవలల ట్యాక్సీ నడిపించేవాడు. అలా నవలలు అలవాట్లోకి వచ్చాయి. తర్వాత లక్ష్మీనారాయణ నవలల ట్యాక్సీ నుండి తెచ్చి తొమ్మిదో తరగతి నుంచి ప్రభాకర్, దాసరి రామస్వామి, నేను నవలలను పోటీపడి చదివేవాళ్ళం. మేనపురి రాజనర్సయ్య నవలల జోలికి వచ్చేవాడు కాదు. వారానికి ఒక సినిమా తెగ చూసేవాడు.

## మార్పులు

మా అమ్మ చేసే స్నేహాలు అన్నీ బీడీల వృత్తికి, కులానికి సంబంధించినవే. ఇరుగుపొరుగులో ఇతర కులాల వాళ్లు వున్నప్పటికీ ఎక్కువగా కలివిడిగా వుండేది కాదు. మమ్ములను అలా కలివిడిగా వుండకూదని మాత్రం చెప్పేది కాదు. ఇరుగు పొరుగులో పద్మశాలీలు, బుకవాళ్లు, మున్నూరు కాపులు, ఎల్లాపులు, భోగం వాళ్లు, వెలమలు, విశ్వబ్రాహ్మణులు వుండే వాళ్లు. పెళ్లిల్లు మాత్రం కులంలోనే చేసుకోవాలనే భావన సాంప్రదాయకంగా ఏర్పడేది. తల్లిదండ్రుల ఆలోచనలే పిల్లలను నడిపిస్తాయి. కుటుంబ సంస్కృతి, కుల సంస్కృతి సొంత కులంలోనే పెళ్లిళ్లు అనే భావనను రక్తంలో ఇంకిపోయేట్టుగా చేశాయి. దాంతో ఇతర కులాల యువతులను చూసినప్పుడు ఆకర్షణ కలిగినప్పటికీ, ప్రేమించాలని అన్పించినప్పటికీ అది తప్పు అనే భావం వెంటనే కలిగేది. ప్రేమించాలని కలిగే భావాలను అణచి వేసే వాడిని. ఇలా దూరపు చూపుతో మనసులోనే ప్రేమించే ప్రేమ కూడా కులాతీతంగా సాగడానికి సంస్కృతి అణచివేత సాధనంగా, అడ్డంకిగా కొనసాగుతూ వచ్చింది. సినిమాల్లో, నవలల్లో ప్రేమలను కులాతీతంగా ఆదర్శీకరించినప్పటికీ వాస్తవిక జీవితంలో దాన్ని ఆచరించడానికి ముందుకు రాని కాలం అది. కాలక్రమంలో అది కూడా సాధ్యమై కులాతీత వివాహాలు పెరగడం సంతోషకరమైన విషయం.

1960 నాటి పరిస్థితులు మారిపోతూ వచ్చాయి. పల్లెటూరికి పిల్లనివ్వడం తగ్గిపోతూ వచ్చింది. పల్లెటూరి పిల్లను పెద్ద ఊరికి ఇవ్వడానికి ఉత్సాహం చూపుతూ వచ్చారు. చదువుకున్న పిల్లవాడికి ఇస్తే ఉద్యోగం చేసుకొని బతుకుతారు. బిడ్డ సుఖంగా బతుకుతుంది. అనుకునే దృష్టి పెరిగింది. పట్టణాల్లో సౌకర్యాలు పెరుగుతూ వచ్చాయి. పల్లెటూరి వాళ్ళు కూడా పల్లెటూరికి ఇవ్వడం పట్ల విముఖత ఏర్పడింది. కోల్పోయిన పల్లెటూరితో సంబంధాలు కలుపుకోవాలని పాతవాళ్ళు చేసే ప్రయత్నాలు కొత్తతరం నిరాకరిస్తూ వచ్చింది. ఆ కాలంలో వ్యవసాయానికి, ఎడ్ల బండ్లకు ప్రాధాన్యత ఉండేది. వాటిని చూసి సంబంధాలు చేసుకునేవారు. ఆ కాలంలో ప్రభుత్వ ఉద్యోగులకు, టీచర్లకు డెబ్బై, ఎనభై రూపాయలు జీతం ఉంటే, బొంబాయి బట్టల కార్మికులకు అంతకు రెట్టింపు వచ్చేది. అందువల్ల చదువుపట్ల నిర్లక్ష్యం ఉండేది. కాలక్రమంలో పరిస్థితి ఎలా మారిపోయిందో 'వరుసలు', 'వారసత్వం', 'కాలంతెచ్చిన మార్పు', 'నానమ్మ', 'చికాగోలో నానమ్మ' కథల్లో చిత్రించాను.

ఆధునిక సమాజంలో పట్టణాలు, నగరాలు, పారిశ్రామిక టౌన్‌షిప్పులు పెరుగుతూ వచ్చాయి. కుల వ్యవస్థ పునాదిగా కొనసాగుతూ వచ్చిన గ్రామీణ స్వయం పోషక ఆర్థిక వ్యవస్థ ఆధునిక యంత్ర ఉత్పత్తి, పారిశ్రామిక అభివృద్ధితో బీటలు వారుతూ వచ్చింది. కుటీర పరిశ్రమలు, చేతివృత్తులు, పారిశ్రామిక ఉత్పత్తుల ధాటికి శిథిలమవుతూ వచ్చాయి. అభివృద్ధిలో తమను తాము వెతుక్కుంటూ పల్లెలనుండి పట్టణాలకు వలసలు సాగాయి. పట్టణాలు పెరుగుతూ వచ్చాయి. గ్రామాలు, గ్రామీణ వ్యవస్థ శిథిలమవుతూ వచ్చింది.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

# మహా పాదయాత్ర ను జయప్రదం చేయండి వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి....



ఎర్రుపాలెం ఫిబ్రవరి 25 ప్రజా పాలన ప్రతినిధి: ఈ నెల 27న జరిగే మహా పాదయాత్ర ను జయప్రదం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత, మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క ప్రజా సమస్యలపై ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచి ప్రభుత్వాల తీరు మార్చుటకు తలపెట్టిన మహాపాదయాత్ర జయప్రదం చేయాలని, కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు జిల్లా కాంగ్రెస్ కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది. ఈనెల 27వ తేదీ నుండి ముదిగొండ మండలం ఎడవల్లి గ్రామం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం నుండి మహా పాదయాత్ర ను భట్టి విక్రమార్క ప్రారంభించనున్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నడుం బిగించి ముందుకు నడిచి అశేష ప్రజానీకం భాగస్వాములు అయ్యేలా చూడాలని కోరుతున్నాను. నేడు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా పాలనను మరచి బడా పారిశ్రామిక వేత్తలకు, కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్నాయి. ప్రశ్నించే వారిని అణచి, వేయడం అక్రమ కేసులు బనాయించడం నేడు ప్రభుత్వాలకు పరిపాటిగా మారింది. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారానికి వచ్చి 7 ఏళ్లు గడుస్తున్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా చేసి రాష్ట్రాన్ని కోలుకోలేని అప్పుల ఊబిలోకి దించారు. నాటి కాంగ్రెస్ హయాంలో రైతు ఆత్మహత్యలు, నిరుద్యోగుల గోసలు ఉండేవికావు. నేడు రైతు మరియు నిరుద్యోగుల ఆత్మహత్యలు కోకొల్లలుగా పెరుగుతున్నాయి. తెలంగాణలో కెసిఆర్ పాలన అరాచక నిజాం దొరల పాలనను మరిపిస్తుంది. ప్రజలను మోసం చేయడంలో కెసిఆర్ తనకు తానే దిట్ట అని రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ గుర్తించారు. అధికారంలోకి వస్తే బిజెపి ప్రతియేటా లక్ష ఉద్యోగాలు ఇస్తామని, టిఆర్ఎస్ ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక ఉన్న సంస్థలను నాశనం చేయడానికి ప్రయత్నం చూస్తున్నాయి. మళ్లీ ఎలక్షన్ గడువు వస్తుండటంతో తెలంగాణ ప్రభుత్వం నోటిఫికేషన్లు వస్తున్నాయంటూ భ్రమను కల్పిస్తున్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను తీవ్ర నిరాశకు గురి చేసింది. యాసంగి పంట వరి వేయవద్దని ఒకవేళ వేస్తే ప్రభుత్వం ఆ వడ్లు ప్రభుత్వం కొన బోదు అంటూ రైతులను భయభ్రాంతులకు గురి చేసింది. ఈ రకంగా రైతులను నిరుద్యోగులను మోసం చేస్తూ అధికారాలను చేజిక్కించుకొంటూ ప్రభుత్వాలు త్వరలోనే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. కాంగ్రెస్ అనాది నుండి రైతుల పక్షాన నిరుద్యోగుల పక్షాన పోరాడుతూనే ఉంది. అందులోనే భాగంగా ఈనెల 27 నుండి కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తలపెట్టిన మహా పాదయాత్ర మొదలు కానుంది. కావున జిల్లా మండల గ్రామాల నుండి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని మహాపాదయాత్ర ను జయప్రదం చేద్దాం అని ఆయన కోరారు.

# లాభసాటి యూనిట్లను ఎంపిక చేసుకోవాలి: కలెక్టర్ వి.పి. గౌతమ్



మధిర ఫిబ్రవరి 25 ప్రజా పాలన ప్రతినిధి మధిర మండలం గురు వారం శుక్రవారం నాడు లిరొంపిమళ్ళ ఎస్సీ కాలనీలో దళితబంధు లబ్ధిదారుల ఇంటికి వెళ్ళి వారి కుటుంబ వివరాలు, ఆలోచనలు, అభిప్రాయాలను తెలుసుకొని దళితబంధు యూనిట్ల స్థాపన పట్ల విధి విధానాలపై స్వయంగా అవగాహన కల్పించిన కలెక్టర్. దళితబంధు యూనిట్ల స్థాపనలో లబ్ధిదారులు తమ ఆసక్తి, అనుభవం మేరకు స్వేచ్ఛగా యూనిట్ల స్థాపన నిర్ణయం తీసుకోవచ్చని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ లబ్ధిదారులకు సూచించారు. దళిత బంధు పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలి:కలెక్టర్. గురువారం రాత్రి గ్రామంలోని కలెక్టర్ నిద్ర చేసిలిశుక్రవారం ఉదయాన్నే దళిత బంధు పథకాన్ని లబ్ధిదారులు నేరుగా కలిసి యూనిట్లు సంగతి తెలుసుకుని వివరాలు దీని ద్వారా భవిష్యత్తులో డెవలప్మెంట్ విషయాలు గురించి వివరించిఈ పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని గలరని తెలిపారు కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి కె.సత్యనారాయణ, ఎం.పి.డి.ఓ విజయభాస్కరెడ్డి, ఆర్.డి.ఓ రవీంద్రనాథ్, తహశీల్దార్ రాజేష్, సర్పంచ్ మధారాబ్, తదితరులు పాల్గొన్నారు.లి

# జడ్పీ చైర్మన్ కృషితో మంజూరైన సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన టిఆర్ఎస్ నాయకులు



మధిరఫిబ్రవరి 25 ప్రజాపాలన ప్రతినిధి :మధిర మండలం మాటూరుపేట గ్రామంలో శుక్రవారం నాడుజిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు కృషితో మంజూరైన నిధులతో గడ్డం సుబ్బారావు ఇంటి దగ్గర నుండి పంతంగి శ్రీను,చేరుకుమల్లి పాపారావు ఇంటి వరకు 5 లక్షల వ్యయంతో నిర్మించే సిసి రోడ్డుకు రామాలయం చైర్మన్ రాయల కోటయ్య చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టించి సి.సి రోడ్డు కు టిఆర్ఎస్ నాయకులు శంకుస్థాపన చేయించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గ్రామ సెక్రటరీ నరేందర్ రెడ్డి, తాటికొండ వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ తోట కృష్ణయ్య,బోలెడ్డు వెంకయ్య,వార్డ్ మెంబర్ పాకాలపాటి ఏసురత్నం,టిఆర్ఎస్ నాయకులు స్వామిరెడ్డి, తల్లపురెడ్డి నాగిరెడ్డి, రావూరి రామారావు, గడ్డం సుబ్బారావు, పంతంగి ప్రభాకర్ రావు, తోట రామారావు, చిదిరాల నాగేశ్వరరావు, కొర్లగంటి మాధవరావు, పోతినేని కృష్ణయ్య, కొర్లగుంట సురేష్ పాల్గొన్నారు.

# 3వ రైల్వే లైన్ భూ నిర్వాసితుల వినతి

### రైల్వే సర్వే అడ్డగోలు1965 లోని రైల్వే భూ సర్వేను అమలు చేయాలి



మధిర ఫిబ్రవరి 25 ప్రజాపాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడుమధిర తాసిల్దార్ కు, మున్సిపాలిటీ కమీషనర్కు ప్రముఖ న్యాయవాది గోపాల ఆధ్వర్యంలో3వ రైల్వేలైన్ బాధితుల వినతి పత్రం అందజేత. మధిర పట్టణంలో 3వ రైల్వే లైన్ నిర్మాణానికి రైల్వే అధికారులు తమ ఇష్టానుసారం హద్దులు ఏర్పాటు చేశారని, వారు వేసిన హద్దుల వలన మా నివాస గృహాలు స్థలాలు కోల్పోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. 1965లో 2వ రైల్వే లైన్ వేస్తున్న సమయంలో ఉన్న రైల్వే సర్వే ప్రకారం హద్దులు నిర్వహించాలని కోరుతూ స్థానిక లడక బజారు కు చెందిన పలువురు మధిర తాసిల్దార్ రాజేష్ కు, మధిర మున్సిపాలిటీ కమిషనర్ అంబటి రమాదేవికి శుక్రవారం వినతి పత్రాలను అందజేశారు. 2008 లో రైల్వే అధికారులు తమకు తెలియకుండా అడ్డగోలు సర్వే చేసి వారి ఇష్టం వచ్చిన విధముగా హద్దులు ఏర్పాటు చేశారని, వారు ఏర్పాటు చేసిన హద్దుల్లో అనేక మంది పేద ప్రజల ఇల్లు ఇళ్ళ స్థలాలు ఉన్నాయని పేర్కొన్నారు. 2015 లో రైల్వే అధికారులు గోడ నిర్మాణం చేసే సమయంలో ఈ విషయమై రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా, నాడు రైల్వే మరియు రెవెన్యూ సిబ్బందికి సంయుక్తంగా సర్వే చేసి రైల్వే వారికి అదనంగా ఎటువంటి భూమి లేదని తేల్చారు. 2008 సర్వే కాకుండా, 1965లో 2వ రైల్వే లైను నిర్మాణ సమయములో ఉన్న సర్వే ప్రకారం హద్దులు నిర్ణయించి, తమకు న్యాయం చేయాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు ఈ కార్యక్రమంలో మధిర పట్టణ ప్రముఖ న్యాయవాది గోపాల్, భీమని గాంధీ, మునుగోడు వెంకటేశ్వరరావు, బత్తుల శ్రీనివాసరావు, కోన వెంకటేశ్వరరావు, గడ్డం సత్యనారాయణ, మునుగోడు కొండా ల తో పాటు, పలువురు రైల్వే లైన్ బాధితులు ఉన్నారు.

# వైఎస్ఆర్ పార్టీ నాయకుల సంబరాలు



జన్నారం రూరల్, పిబ్రవరి 25, ప్రజాపాలన: రాష్ట్రంలో వైఎస్ఆర్ పార్టీకి భారత ఎన్నికల సంఘం అధికారిక గుర్తింపు తెల్పిందని ఈమేరకు పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఆదేశాల మేరకు మండల కేంద్రంలో గురువారం కోడురి చంద్రయ్య పార్టీ నాయకులు, కార్యకర్తలు మధ్యలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నామని అన్నారు, ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా పిలుపు ననుసరించి ప్రధాన చౌరస్తాలలో, మండల కేంద్రం, నియోజకవర్గ, జిల్లాలో పెద్దఎత్తున కేకులు కట్ చేసి ఘనంగా సంబరాలు జరపి విజయవంతం చేయాలని అమె పిలుపునిచ్చారని అయన కోరారు, ఈ కార్యక్రమంలో కోడురి చంద్రుయ్య, సిరికొండ లక్ష్మీ, కమ్మర్ల సంఘం రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు, మండల అధ్యక్షుడు కొప్పుల రాము, గంధం దేవాదాస్, ఇటు సంజీన్, అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి డాక్టర్ కు వైద్య రత్న పురస్కారం



బెల్లంపల్లి ఫిబ్రవరి 25 ప్రజాపాలన ప్రతినిధి: ప్రతి ఏట ఉత్తమ వైద్యులకు హైదరాబాద్ మథర్ తెరిసా పౌండేషన్ వారు అందించే వైద్య రత్న పురస్కారాన్ని మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణానికి చెందిన డాక్టర్ సంతోష్ సింగ్ ను ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పురస్కారాన్ని 27వ తేదీ ఆదివారం నాడు హైదరాబాద్ రవీంద్రభారతిలో హోమ్ మినిస్టర్ మహమూద్అలీ చేతులమీదుగా అందుకోనున్నారని తెలిపారు. సంతోష్ సింగ్ డాక్టర్ ప్రభుత్వ వైద్యుడిగా అనేక మండలాల్లో పనిచేస్తూ పేద ,దళిత, హరిజన, గిరిజనులకు, ఎంతో విలువైన వైద్య సేవలను అందించినందుకు గాను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ పురస్కారానికి ఎంపికైన సందర్భంగా సంతోష్ సింగ్ కు బెల్లంపల్లి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# డాక్టర్ రమణ ను సన్మానించిన ట్రస్మా సభ్యులు



మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 25, ప్రజాపాలన: తెలంగాణ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హొూం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మంచిర్యాలకు చెందిన ప్రముఖ ఈ ఏన్ టి డాక్టర్ పూజారి రమణ ను మంచిర్యాల జిల్లా ప్రైవేట్ పాఠశాలల సంఘం ట్రస్మా జిల్లా అధ్యక్షులు రాపోలు విష్ణు వర్ధన్ రావు, ట్రస్మా సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షులు రాపోలు విష్ణువర్ధన్ రావు మాట్లాడుతూ భవిష్యత్తులో వారు ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులు పొంది ప్రజా సేవ చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా పట్టణ అధ్యక్షులు ఉస్మాన్ పాషా, రాష్ట్ర ఉపాధ్యక్షులు కస్తూరి పద్మ చరణ్, జిల్లా సంయుక్త కార్యదర్శి ఉదారి చంద్రమోహన్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ విక్రమ్ రావు, జుల్ఫిఖర్ అహ్మద్, సాధిక్ పాష, శేఖర్, మోహన్ వర్మ తదితరులు పాల్గొన్నారు.


# కార్మికుల అపరిస్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### ఏఐటీయూసీ నాయకుల డిమాండ్



బెల్లంపల్లి ఫిబ్రవరి 25 ప్రజాపాలన ప్రతినిధి: బెల్లంపల్లి ఏరియా గోలేటి లోని సింగరేణి కార్మికుల అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ కార్యదర్శి ఎస్, తిరుపతి అన్నారు. శుక్రవారం నాడు బెల్లంపల్లి ఏరియా గోలేటి లోని బి పి ఏ ఉ పరితల గని మరియు ఏరియా వర్క్ షాప్ లో ఏఐటీయూసీ నాయకులు సందర్శించి కార్మికులు సమస్యలు తెలుసుకోవడం జరిగింది, ఈ సందర్భంగా కార్యదర్శి ఎస్ తిరుపతి మరియు ఉపాధ్యక్షులు భయ్యా మొగిలి కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు, అపరిష్కృతంగా ఉన్న కార్మికుల సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని వారన్నారు. కార్మికుల సీ ఎం పి ఎఫ్ చిట్టి లను వెంటనే ఇవ్వాలని ,మెడికల్ బోర్డు ను వెంటనే ఏర్పాటు చేయాలని, అర్హులైన కార్మికులను మెడికల్ అన్ఫిట్ చేసి వారసు లకు వెంటనే ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. పదవి విరమణ పొందిన కార్మికులకు దీపావళి బోనస్, మరియు లాభాల వాటా చెల్లించాలని, ఈ పి ఆపరేటర్లు ఈ పీ ట్రేడ్స్ మెన్ల మరియు క్లరికల్ సిబ్బంది బదిలీలు కౌన్సిలింగ్ ప్రక్రియ ద్వారానే జరపాలని డిమాండ్ చేశారు.

## నానితో అంతా 'ఓకే' అనుకునేలా థమన్ ట్వీట్..!



నాని నటించిన 'టక్ జగదీష్' సినిమాకు ఎస్ ఎస్ థమన్ సంగీతం సమకూర్చారనే సంగతి తెలిసిందే. అయితే బ్యాగ్రౌండ్ స్కోర్ మాత్రం మరో సంగీత దర్శకుడు గోపీ సుందర్ తో చేయించడం అప్పట్లో చర్చనీయాంశం అయింది. ఈ సినిమా విషయంలోనే నాని – తమన్ మధ్య క్రియేటివ్ డిఫరెన్సెస్ వచ్చాయని ప్రచారం జరిగింది. థమన్ సైతం ఓ ఇంటర్వ్యూలో తన బ్యాగ్రౌండ్ స్కోర్ నాని కి నచ్చకోలేదని వెల్లడించారు. అయితే థమన్ చేసిన ట్వీట్ ఇప్పుడు వారి మధ్య అంతా బాగానే ఉందనే విషయాన్ని సూచిస్తుంది.ప్రాజెక్ట్ ఒప్పుకున్న తర్వాత తన చేతి నుంచి వెళ్లిపోయిన సినిమా తన కెరీర్ లో 'టక్ జగదీష్' ఒకటేనని ఆ మధ్య చెప్పిన థమన్.. ఆ సినిమాకి తాను చేసిన బ్యాగ్రౌండ్ స్కోర్ హీరో నాని నచ్చలేదని తెలిపారు. అందుకే మళ్ళీ వేరే మ్యూజిక్ డైరెక్టర్ తో చేయించుకున్నారని అన్నారు. ఆ విషయంలో కొంచం బాధ పడ్డానని.. ఆలా తన లైఫ్ లో ఫస్ట్ టైం జరిగిందన్నారు. తాను హార్ట్ ఫుల్ గానే వర్క్ చేసానని.. కానీ ఎక్కడ తప్పు జరిగిందో తెలియలేదని థమన్ చెప్పారు.అయితే నాని పెర్ఫార్మన్స్ తనకు బాగా ఇష్టమని.. ఈగ – గ్యాంగ్ లీడర్ తో సహా చాలా సినిమాలు ఇష్టమని థమన్ అన్నారు. నాని సినిమాకు మ్యూజిక్ అందించే అవకాశం వస్తే తప్పకుండా చేస్తానని.. తనకు ఈగోలు ఏమీ లేవని.. అలాంటివి బుర్రలో ఉంచుకోనని.. మూవ్ ఆన్ అయిపోతానని థమన్ చెప్పుకొచ్చారు. చెప్పినట్టుగానే ఏదీ మనసులో పెట్టుకోకుండా నాని పుట్టినరోజు సందర్భంగా థమన్ శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేసారు."నేను ఎప్పుడూ ప్రేమించే.. కలిసి పనిచేయడానికి ఇష్టపడే వ్యక్తికి మెనీ మోర్ హ్యాపీ రిటర్న్స్. కష్టపడి పని చేయడం.. సినిమాల పట్ల అతని అభిరుచి మరియు అతని ఉత్పాదకత సాటిలేనివి. నా ప్రియమైన సోదరుడు నాని గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు" అని థమన్ ట్వీట్ లో పేర్కొన్నారు. దీనిని బట్టి 'టక్ జగదీష్' సినిమా దూరమైనా థమన్.. మళ్ళీ నాని చిత్రానికి వర్క్ చేయడానికి రెడీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇకపోతే నాని ప్రస్తుతం 'అంటే సుందరానికి' సినిమాతో పాటుగా 'దసరా' చిత్రంలో నటిస్తున్నారు. మరోవైపు థమన్ వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు. థమన్ మ్యూజిక్ అందించిన 'భీమ్లా నాయక్' సినిమా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. త్వరలో 'గని' చిత్రంతో పాటుగా బ్యాగ్రౌండ్ స్కోర్ కంపోజ్ చేసిన 'రాధే శ్యామ్' మూవీ రిలీజ్ కానున్నాయి.

## సూపర్ స్టార్ రిలీజ్ చేసిన ధోనీ 'అథర్వ'

టీం ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ ప్రధాన పాత్రలో పూర్తిగా గ్రాఫిక్స్ తో రూపొందుతున్న వెబ్ సిరీస్ 'అథర్వ'. ఈ వెబ్ సిరీస్ ను ఒక నవల ఆధారంగా రూపొందించడం జరిగింది. ఆ నవల పేరు 'అథర్వ : ది ఆరిజన్'. అత్యంత విభిన్నమైన కథగా చెబుతున్నారు. అథర్వ నవలకు సంబంధించిన ట్రైలర్ ను మరియు బుక్ యొక్క కవర్ పేజీని తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు.అథర్వ నవల ట్రైలర్ ధోనీ మాటలతో ఆరంభం అవుతుంది. ఒక అద్భుతమైన ఫీలింగ్ ను కలిగించేలా నవల కథ ఉంటుందని.. అంతే కాకుండా రియల్ క్యారెక్టర్స్ ను తలపించేలా గ్రాఫిక్స్ ఫోటోలను బుక్ లో ముద్రించడం జరిగిందని ధోనీ వీడియో లో పేర్కొన్నాడు. అంతే కాకుండా ఈ బుక్ ను అమెజాన్ లో ఆర్డర్ చేసుకోవచ్చు అంటూ కూడా ధోనీ చెప్పుకొచ్చాడు.ఇక ఈ నవల ట్రైలర్ ఆవిష్కరణ సందర్బంగా సూపర్ స్టార్ రజినీ కాంత్ మాట్లాడుతూ అథర్వ నవలకు మంచి ఆధరణ దక్కాలని కోరుకుంటున్నట్లుగా చెప్పుకొచ్చాడు. పుస్తకం అద్బుతంగా డిజైన్ చేశారని.. కథ తప్పకుండా ప్రతి ఒక్కరికి నచ్చే విధంగా ఉంటుందనే నమ్మకంను వ్యక్తం చేశాడు. కథ లో అక్కడక్కడ వచ్చే ఫోటోలు మరియు పాత్రలకు సంబంధించిన విషయాలను పుష్పకంను చాలా ప్రత్యేకంగా మల్చాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశాడు. ట్రైలర్ లో బ్యాక్ గ్రౌండ్ స్కోర్ చాలా పవర్ ఫుల్ గా ఉండటంతో కీలక పాత్ర అయిన అథర్వ ను పరిచయం చేయడం కూడా జరిగింది. ధోనీ యానిమేషన్ మోడల్ ను ట్రైలర్ చివర్లో చూపించారు. వెబ్ సిరీస్ ను కూడా ఇదే జోష్ తో పట్టాలెక్కిస్తారా అనేది చూడాలి. నవలకు వస్తున్న రెస్పాన్స్ నేపథ్యంలో వెబ్ సిరీస్ స్పీడ్ పెంచే అవకాశాలు మరింతగా ఉన్నాయి.

## ఆకతాయి పనులు మానుకోకపోతే ఇంతే ఆదా!



సాధారణంగా హీరోయిన్స్ లో అభద్రతా భావం ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే ఎన్నో సిఫారసులను దాటుకుని ఒక అవకాశం వాళ్ల వరకూ రావలసి ఉంటుంది. ఇక ఇప్పుడు ఫలానా పాత్రను ఫలానా హీరోయిన్ మాత్రమే చేస్తే బాగుంటుందనే స్థాయి పాత్రలు కూడా ఏమీ లేవు. ఏ పాత్రను ఎవరు చేసినా ఒకటే .. ఎవరికి క్రేజ్ ఎక్కువ ఉంటే వారినే అవకాశాలు వెతుక్కుంటూ వెళతాయి. ఇక ఆ తరువాత వరుసలో ఉన్న కథానాయికలకు పెద్ద సినిమాల్లో ఛాన్సులు ఉండవు .. అలా అని చెప్పేసి చిన్న సినిమాలు చేయలేరు.కానీ ఎప్పుడూ జనాలకి టచ్ లో ఉండాలి .. అందరికి కాకపోయినా అందులో కొంతమందైనా తమ గురించి మాట్లాడుకోవాలి అనుకుంటారు. అందుకు వేదికగా సోషల్ మీడియా ఉండనే ఉంది .. అంతే ఇక చెలరేగిపోతారు. తోచీతోచనమ్మ తోటికోడలి పుట్టింటికి వెళ్లినట్టు తమకి తోచింది చేసేస్తుంటారు. అలా వాళ్లు చేసే పనులు కొన్ని ఒక్కోసారి వివాదాస్పదమవుతుంటాయి .. వీలైనన్ని విమర్శలు తెచ్చిపెడుతుంటాయి. తాజాగా ఈ విషయం అందాల కథానాయిక ఆదా శర్మకి కూడా అనుభవంలోకి వచ్చింది.ఆదా శర్మ .. తెలుగు .. తమిళ .. కన్నడ .. హిందీ భాషల్లో నటించింది. కాకపోతే అంతగా విజయాలను అందుకోలేక పోయింది. సోలో హీరోయిన్ గా హిట్స్ ను తన ఖాతాలో వేసుకోలేకపోయింది. అలాంటి ఆదా శర్మ సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉంటుంది.ఎప్పటికప్పుడు సరదాగా కొన్ని ఫొటోలను షేర్ చేస్తూ సందడి చేస్తుంటుంది. అలా తాజాగా ఆమె తన ఫేస్ బుక్ లో బప్పీలహరి ఫొటోకి తన ఫొటో జోడించింది. బప్పీలహరీ మాదిరిగా వంటినిండా బంగారు ఆభరణాలు ధరించి పోజిచ్చి 'ఎవరి ఫొటో బాగుంది?' అనే అర్థం వచ్చేలా ఒక క్యాప్షన్ వదిలింది.అంతే ఆమె చేసిన పనికి నెటిజన్లు తీవ్రమైన సహనానికి లోనయ్యారు. "నీకేమైనా బుర్ర పనిచేస్తుందా? అంత పెద్దాయనతో పోల్చుకుంటావా? అదీ ఈ లోకాన్ని వదిలిపోయిన వ్యక్తిని గురించి ఇలా అడుగుతావా? బప్పీలహరి లెజెండ్ .. ఆయనతో నీకు పోలిక ఏంటి? ఒక పని చేసే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచన చేయాలి. ఫేమస్ కావడం కోసం గొప్పవాళ్లను ఇలా లాగవద్దు. సరదా కోసం ఇలాంటి పనులు చేయడం వలన దిగజారిపోకూడదు. ఇలాంటి పనులు చేసి నీ మీదున్న గౌరవం పోగొట్టుకోవద్దు'' అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. 30 ఏళ్లకు ముందే ఈ తరం పాడుకునే పాటలను అందించిన ఆయనతో ఇలాంటి ఆకతాయి పనులు చేస్తే ఎలా ఉంటుందనేది ఆదాకి తెలిసొచ్చినట్టే!

## అందాల రాశి ఖన్నాకు అసలేమైంది?!

తెలుగు తెరకు కొంతకాలం క్రితం పరిచయమైన అందమైన కథానాయికలలో రాశి ఖన్నా ఒకరు. వెండితెరని వెన్నెల సరస్సులా మార్చిన గ్లామర్ ఆమె సొంతం. కలువ పూల రాశి పోసినట్టుగా కనిపించే ఈ సుందరిని చూసి అదుపు తప్పని మనసు లేదంటే అతిశయోక్తి కాదు.ఆమె ఊహలకు దూరం కాలేకపోయిన హృదయం లేదంటే ఆశ్చర్యం లేదు. అంతలా .. అందమైన అమృత భాండంలా ప్రేక్షకులకు కనిపించింది. తేట కళ్లతో .. ఊట చూపులతో నిద్దర్లు లేకుండా చేసింది. అలాంటి రాశి ఖన్నా ఒక రేంజ్ లో దూసుకుపోతుందని అంతా అనుకున్నారు.అయితే ఆమె ఆ స్థాయిలో స్పీడ్ చూపించలేదు. వచ్చిన అవకాశాలను ఓపికగా చేసుకుంటూ వెళుతోంది. హిట్ వచ్చినా హడావిడి చేయలేదు .. ఫ్లాప్ వస్తే కుంగిపోలేదు. అలా తడబడకుండా కెరియర్ ను నెట్టుకొస్తున్న రాశి ఖన్నా పట్ల అందరిలోను ఒక సాఫ్ట్ కార్నర్ ఉంది. అలాంటి పరిస్థితుల్లో ఆమె 'వరల్డ్ ఫేమస్ లవర్' సినిమాలో ఒక నాయికగా కనిపించింది. ఆ సినిమా చూసినవాళ్లు ఆ పాత్రను రాశి ఖన్నా ఎంచుకోవడం పట్ల అసహనాన్ని.. అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఆ సినిమా ఫ్లాప్ తో పాటు రాశీకి కాస్త చెడ్డ పేరును కూడా తెచ్చిపెట్టింది.కారణం ఏదైనా ఈ సినిమా తరువాత రాశి ఖన్నా తమిళ సినిమాలపైనే ఎక్కువగా ఫోకస్ పెట్టింది. అలాగే హిందీ వెబ్ సిరీస్ లపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. తమిళంలో ఆమె చేసిన సినిమాలు నాలుగు విడుదలకి రెడీ అవుతున్నాయి. అలాగే తెలుగులో గోపీచంద్ సరసన చేసిన 'పక్కా కమర్షియల్' మే 20వ తేదీన ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతోంది. మారుతి దర్శకత్వంలో చేయడం ఆమెకి ఇది రెండవ సారి. ఇక విక్రమ్ కుమార్ దర్శకత్వంలో చైతూ జోడీగా చేసిన 'థ్యాంక్యూ' కూడా ఈ ఏడాదిలోనే విడుదల కానుంది.ఇటు తెలుగులో ను .. అటు తమిళంలోను రాశి ఖన్నా నుంచి రానున్న సినిమాలన్నీ చాలా కాలం క్రితం ఒప్పుకున్నవే. కొత్తగా ఆమె సైన్ చేసిన సినిమా లేవీ కనిపించడం లేదు. తెలుగులో



కొత్త కథానాయికల జోరు అంతకంతకూ పెరుగుతున్న ఈ సమయంలో రాశి ఖన్నా యాక్టివ్ గా లేకపోతే కష్టమే. పైగా ఆమె తెలుగు సినిమాలు చేస్తే తమిళ సినిమాలకి అక్కడ సినిమాలు చేస్తే ఇక్కడ గ్యాప్ ఇచ్చేస్తోంది. ఇది కెరియర్ ను ప్రమాదం పడదోసే అలవాటే. అందువలన రాశి ఖన్నా తన అమాయకత్వాన్ని పక్కన పెట్టకపోయినా అందాన్ని .. అదృష్టాన్ని నమ్ముకుని కూర్చోకుండా కాస్త లౌక్యాన్ని చూపకపోయినా కష్టమే!

## విజయ్ దేవరకొండ మరో పాన్ ఇండియా చిత్రం?



అర్జున్ రెడ్డి సక్సెస్ తో విజయ్ దేవరకొండ పాన్ ఇండియా లో పాపులర్ అయిన సంగతి తెలిసిందే. సినిమా ఒక్క తెలుగులోనే రిలీజ్ అయినా వివిధ భాషల్లో అర్జున్ రెడ్డి రీమేక్ అవ్వడం విజయ్ కి కలిసొచ్చింది. ఆ ఒక్క హిట్ బాలీవుడ్ అనూహ్యమైన గుర్తింపును తెచ్చి పెట్టింది. సరిగ్గా ఇదే ఇమేజ్ ని ఎన్ క్యాష్ చేసుకునేందుకు పూరి రంగంలోకి దిగి లైగర్ చిత్రాన్ని తెలుగు.హిందీ భాషల్లో తెరకెక్కిస్తున్నారు.అలా విజయ్ తొలి బాలీవుడ్ చిత్రంతో హిందీలో లాంచ్ అవుతున్నాడు. పూరికి బాలీవుడ్ లో కొద్దో గొప్ప ఇమేజ్ ఉంది. అమితాబచ్చన్ తో తెరకెక్కించిన భుడ్డా.. హొగా తెరా బాప్ బిజినెస్ మెన్ లాంటి చిత్రాలతో పూరికి ఉత్తారిదిన ఓ ఇమేజ్ క్రియేట్ అయింది.యశ్ రాజ్ ఫిలింస్ ద్వారా సినిమా రిలీజ్ అవుతున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున థియేటర్లు దొరికే అవకాశం ఉంది. లైగర్ సక్సెస్ అయితే గనుక ఆ ప్రభావం విజయ్ తదుపరి చిత్రాలపై ఉంటుంది. ఈనేపథ్యంలో విజయ్ ప్లానింగ్ కూడా అన్ని రకాలుగా వేసుకుని ముందుకు కదులుతున్నట్లు తెలుస్తోంది.శివ నిర్వాణ దర్శకత్వంలో విజయ్ ఓ చిత్రం కమిట్ అయిన సంగతి తెలిసిందే. త్వరలోనే ఈసినిమా సెట్స్ కు వెళ్లనుంది. ఇందులో హీరోయిన్ గా బాలీవుడ్ భామ కియారా అద్వాణీని ఎంపిక చేసారు. తొలుత చిత్రాన్ని కేవలం తెలుగులోనే తెరకెక్కించాలని ప్లాన్ చేసినట్లు తెలిసింది. కానీ తాజాగా ఈ కాంబో పాన్ ఇంటియా కేటగిరిలోనే సినిమా తెరకెక్కించాలని భావిస్తున్నారుట.తెలుగుతో పాటు..ఏక కాలంలో హిందీలో కూడా తెరకెక్కించాలని ప్లాన్ చేస్తున్నారు. మొత్తంగా చిత్రాన్ని పాన్ ఇండియా కేటగిరీలో రిలీజ్ చేస్తే బాగుంటుందని ద్వయం సన్నాహకాల్లో ఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే కియారాకి భారీగా పారితోషిక ఆఫర్ చేసి ప్రాజెక్ట్ లోకి దించినట్లు టాక్ వినిపిస్తోంది. అయితే శివ ఎంపిక చేసుకున్న స్క్రిప్ట్ ఎలాంటిది? అన్నది తెలియాల్సిన అంశం. గతంలో ఆయన లవ్ స్టోరీ బ్యాక్ చిత్రాలే తెరకెక్కించి సక్సెస్ లు అందుకున్నారు. టక్ జగదీష్ మినహా నిన్ను కోరి మజిలీ చిత్రా లు బ్లాక్ బస్టర్ అయిన సంగతి తెలిసిందే. ఆ నమ్మకంతోనే విజయ్ అవకాశం ఇచ్చాడు. ఇప్పుడా నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత విజయ్ పై ఉంది. అయితే పాన్ ఇండియా థాట్ అనేది విజయ్ ఐడియాగానే వినిపిస్తోంది. లైగర్ పై ఉన్న ధీమాతోనే ముందొస్తు ప్లాన్ లో భాగంగా గా శివని పాన్ ఇండియా ప్రాజెక్ట్ సిద్ధం చేస్తున్నాడని తెలుస్తోంది. శివ మార్క్ లవ్ స్టోరీ అనే ప్రచారం సాగుతోంది. లవ్ స్టోరీ అనేది యూనివర్సల్ కాబట్టి పాన్ ఇండియాకి కనెక్ట్ అయ్యేలా సబ్జె లో కొద్ది పాటి మార్పులు చేసి తెరకెక్కిస్తే అన్ని ప్రాంతాల ప్రేక్షకులు ఆదరిస్తారు అన్న నమ్మకంతో మూవ్ అవుతున్నారనే సంకేతాలు అందుతున్నాయి. మరి అసలు కథ ఏంటన్నది? కొద్ది రోజులు ఆగితేగాని తెలియదు. ఇటీవలే ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయి. అతి త్వరలోనే సినిమా ప్రారంభం కానుంది.

## అజిత్ "వలిమై" డిజిటల్ ప్రీమియర్ గా వచ్చేది అప్పుడే!




అజిత్ కుమార్ హీరోగా నటించిన తాజా చిత్రం వలిమై. ఈ చిత్రం విడుదల అయ్యి పాజిటివ్ టాక్ ను సొంతం చేసుకుంది. తమిళ నాట ఈ చిత్రం సెన్సేషన్ క్రియేట్ చేస్తుంది. హెచ్. వినోద్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతాన్ని అందిస్తున్నారు. బోని కపూర్ నిర్మించిన ఈ చిత్రం త్వరలో డిజిటల్ ప్రీమియర్ గా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం ను వచ్చే నెల మార్చ్ 25 వ తేదీన డిజిటల్ ప్రీమియర్ గా జీ ప్రేక్షకుల ముందుకు తీసుకు రానుంది. మిగతా బాషల్లో కూడా ఈ చిత్రం అందుబాటులో ఉండే అవకాశం ఉంది. భారీ ధరకు ఈ చిత్రాన్ని జీ కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. హుమ ఖురేషీ, కార్తికేయ లు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రం ఏ తరహా వసూళ్ళను రాబడుతుందో చూడాలి.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989